సీసీరోడ్డు పనులకు భూమిపూజ



నవతెలంగాణ- కల్హేర్

నూతన నిజాంపేట మండలంలోని మునిగేపల్లి గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్ . ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య. జడ్పిటిసిలు రాఘవరెడ్డి. నరసింహారెడ్డి. స్థానిక గ్రామ సర్పంచ్ నవాబ్ పటేల్. పిఎసిఎస్ చైర్మెన్ సంగారెడ్డి.మాజీ వైస్ ఎంపీపీ అంజి రెడ్డి. మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎస్.యాకోబు. క్యాంపు మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్ . సిహెచ్ఓ ఏక్నాథం. మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం. ఏఎన్ఎంలు బాలమణి. సుకన్య .మంజుల. హెచ్ ఎ రాములు. బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి. గ్రామస్థులు కశయ్య.కిషన్. న్యలకంటి భూమయ్య.గ్రామ వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 10 మార్చి 2023

చెరువులో గొర్రెలను కడుగుతుండగా తండ్రీ కొడుకు మృతి



నవతెలంగాణ-చేర్యాల

గొర్రెలను కడుగుతుండగా తండ్రీ కొడుకులు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండలంలోని ఆకునూరు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బత్తుల కనకయ్య(50), ఆయన కుమారుడు అరవింద్(16) కలిసి గ్రామ శివారులోని ఎల్లమ్మ చెరువు వద్ద తమ గొర్రెలను కడిగేందుకు వెళ్లారు. కనకయ్య చెరువులోని లోతైన గుంతలో పడిపోవడాన్ని అతని కుమారుడు అరవింద్ గమనించాడు. తండ్రిని కాపాడేందుకు వెళ్లిన అరవింద్ కూడా చెరువులో మునిగిపోయాడు. పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. చెరువు చాలా లోతుగా ఉండటంతో గజ ఈతగాళ్లను రప్పించి మృతదేహాల కోసం గాలించారు. మృతదేహాలను బయటికి తీశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నూతన గృహప్రవేశంలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్

కంగ్టి మండలంలోని గాజుల్పడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి నారాయణఖేడ్ పట్టణంలో హాజరై ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారాం, గ్రామ నాయకులు సురేందర్ పాటిల్, నాయకులు రాజు సేట్,మాణిక్ రెడ్డి ఉన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రం అందజేత



నవ తెలంగాణ- గజ్వేల్

ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు జరిగే శ్రీ సీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేసినట్లు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ తెలిపారు. గురువారం వారి నివాసంలో కలిసి పత్రికలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు ,మఠం శివకుమార్, మఠం నవీన్ కుమార్, నాయకులు కళ్యాన్కర్ నర్సింగ్ రావు, గోలి సంతోష్, ,జంగం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చక్కటి చేతిరాతతో అధిక మార్కులు సాధించొచ్చు



నవతెలంగాణ వర్గల్

మండలం కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు హిందీ, ఇంగ్లీష్, తెలుగు, చేతి రాతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున వారు చక్కని చేతిరాతతో పరీక్షలు రాస్తే మంచి మార్కులు సంపాదించవచ్చనే ఉద్దేశంతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంజాల వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. పదోతరగతి విద్యార్థులతో పాటు 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు కూడా చేతిరాతలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ చేతివ్రత నిపుణువు అహ్మద్ చేతి వ్రాతతో పాటు పరీక్షలను ఏ విధంగా రాయాలి మరియు ఎలాంటి భయాందోళనలు గురికాకుండా మంచి మార్కులు ఎలా సంపాదించాలని విషయంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి గారు బిసి హాస్టల్ వార్డెన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేశపతి శ్రీనివాస్‌కు సన్మానం



నవ తెలంగాణ-గజ్వేల్

తెలంగాణ మలిదశ ఉద్యమ సమయం నుండి ఇప్పటి వరకు కేసీఆర్ వెంటనే ఉంటూ తెలంగాణ అభివృద్ధిలో ఎంతో కీలకమ్మైన పాత్ర పోషించిన కవి గాయకులు దేశపతి శ్రీనివాస్కు ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన సందర్భంగా వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నేతృత్వంలో వారిని కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, రైతుబంధు సమితి రాష్ట్ర సభ్యులు దేవి రవీందర్ , గజ్వేల్ మర్కుక్ మండల అధ్యక్షులు బెండే మధు , మొర్సు కరుణాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ- కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన పబ్బతి కిషన్ రెడ్డి కుమారుడు మహేశ్వరరెడ్డి వివాహం గురువారం నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి జయ శ్రీ రెడ్డి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన కుర్మ మల్లయ్య కుమారుడి వివాహం గురువారం వారి స్వగ్రామంలో జరిగింది ఈ వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎంపీపీ మహిపాల్ రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రావు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు.మండల ఎస్టీ సేల్ అధ్యక్షులు నారాయణ నాయక్. ఎంబిఆర్ సేన అధ్యక్షులు కిరణ్ రావు పాటిల్.నాయకులు బాబు. నర్స గౌడ్,సోషల్ మీడియా కన్వీనర్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

టికెట్ నీకా..నాకా



- రఘునందన్‌రావు కర్చీఫ్
- నాకే టికెటంటూ నందీశ్వర్ ధీమా
- కాంగ్రెస్‌లో కాట, గాలి..
- బీఆర్ఎస్‌లో గూడెం, నీలం మధ్య పోటీ
- మూడు పార్టీల్లోనూ తగ్గేదే లేదంటోన్న లీడర్లు
- బీఫాం వస్తే సరి.. లేదంటే పోటీ కన్‌ఫాం
- పటాన్‌చెరులో వేడెక్కిన ఎన్నికల వాతావరణం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పటాన్‌చెరు పారిశ్రామిక కేంద్రంగా ఉం ది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న ప్రాం తం కావడంతో అక్కడ పాలక పార్టీలన్నీ కూడా ఆర్థిక, అంగ బలం ఉన్న వ్యక్తుల్నే బరిలోకి దించుతారు. ఈ సారి ఆ పోటీ మరింత తీవ్రంగా ఉండ నుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడో సారి కూ డా గెలిచి తీరాలనే పట్టుదలతో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని ప్రజలకు అందించడమే కాకుండా వ్యక్తిగతంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో పట్టు నిలుపుకుంటు న్నారు. ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలమైన పార్టీగా ఉంది. ఆర్థిక వనరులున్న నాయకులకు కూడా కొదవలేదు. అధికార బీఆర్ ఎస్‌కు ప్రజల్లో పట్టు ఉండడమే కాకుండా నాయకులంతా కలిసి పనిచేస్తే ఈ సారి కూడా గెలవడానికి అవకాశముందనే చర్చ ఉంది. అయితే ఆ పార్టీలోనూ ఇద్దరు ముగ్గురు టికెట్ ఆశిస్తుండడంతో గ్రూపుల తగాదాలు తారా స్థాయికి చేరాయి. ఇక కాంగ్రెస్ కూడా తక్కువేం కాదన్నట్లుగా ఇద్దరు ముగ్గురు టికెట్ రేసులో ఉన్నారు. ఇక బీజేపీలో అయితే ఐదు గ్రూపులుగా పనిచేస్తున్నారు. టికెట్ కోసం ఎవరికి వారే రాష్ట్ర నాయకుత్వం ఆశిస్తున్నలున్నాయని చెబుతూ ప్రచారం చేసుకుంటున్నారు. ఇలా మూడు పార్టీల్లోనూ టికెట్ కోసం తీవ్రమైన పోటీ నెలకొనడంతో ఇప్పటి నుంచే బలప్రదర్శనకు దిగుతూ పై చేయి సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని మెప్పించేలా పార్టీ కార్యక్రమాలు, ప్రయివేట్ కార్యక్రమాలు చేస్తూ తమ వెంట జనం ఉన్నారని నిరుపించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

> అన్ని రాజకీయ పార్టీలు ఏవో కార్యక్రమాలు చేస్తూ ప్రజల్ని ఆకర్షించే ప్రయత్నాలు సాగుతున్నాయి. పార్టీల కంటే వ్యక్తులుగానే ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లో ఉండేందుకు పోటీ పడుతున్నారు. ఏ చిన్న పని చేసినా దాన్ని రాజకీయ కోణంలోనే చేస్తుండడంతో ఆ నియోజకవర్గాల్లో ఎన్నికల వాతావరణం కనిపిస్తుంది. పార్టీ టికెట్ తమకే అంటే కాదు తమకే అంటూ పోటీ పడుతూ కార్యక్రమాలు చేస్తూ కోట్లు ఖర్చు చేస్తున్న పరిస్థితి. బీఫాం వస్తుందా..? రాదా..? అన్నది పక్కనపెట్టి పోటీ చేయడం మాత్రం కన్‌ఫాం అంటున్నారు. ఆర్థిక, అంగ బలంతో బస్తీమే సవాల్ అంటూ టికెట్ల కోసం తెగ ఆరాటపడుతున్న నియోజకవర్గాల్లో పటాన్‌చెరు ఒకటి. ఆ నియోజకవర్గంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్, బీజేపీలో టికెట్ల కోసం తీవ్రమైన పోటీ నెలకొంది.

బీజేపీలో పోటీ తీవ్రం



బీజేపీలో టికెట్ కోట్లాట తీవ్రం గా ఉంది. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి పటాన్‌చెరు నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలో పార్టీని ఏకతాటిపై నడిపే విషయంలో నరేందర్‌రెడ్డిపై పలు విమర్శలు వచ్చాయి. ఆయనకు వ్యతిరేకంగా పలు నియోజకవర్గాల్లో బీజేపీ వాళ్లే గొడవలకు దిగారు. ఇక ఆయన స్థానంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కావాలని చూస్తున్న మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ కూడా ఈ సారి బరిలో దిగేది నేనే అంటున్నారు. బండి సంజయ్ ఆశీస్సులతో టికెట్ తనకే వస్తుందనే భరోసాతో ఉన్నట్లు చెబుతున్నారు. మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ కూడా టికెట్ రేసులో ఉన్నారు. వీరందర్నీ పక్కన పెట్టి తనకే టికెట్ వస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చెబుతున్నారంట. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక నుంచి కాకుండా పటాన్చెరు నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగనున్నట్లు తెలుస్తుంది. ఆయన ఇప్పటికే పటాన్‌చెరు సెంటర్‌గా రాజకీయ వ్యూహాలు మొదలు పెట్టినట్లు చెబుతున్నారు. పటాన్‌చెరు ప్రాంతంలో న్యాయవాదిగా పనిచేసిన రఘునందర్‌నావు దుబ్బాకలో ఎదురుగాలి వీస్తున్నందున పటాన్‌చెరు సేఫ్‌జోన్‌గా భావిస్తున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.



బీఆర్ఎస్‌లో నీలం మధు, ఎమ్మెల్యే మధ్య పోటీ





వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తానే పోటీ చేస్తానన్న ధీమాతో నీలం మధు ఉన్నారు. పార్టీ టికెట్ తనకే వస్తుందన్నట్లుగా ఆయన కార్యక్రమాలు సాగుతున్నాయి. వ్యక్తిగతంగా ముదిరాజ్ సంఘం నాయకుడిగా సర్పంచ్‌గానే కాకుండా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడుగా ప్రాచుర్యం పొందిన ఆయన ఈ సారి ఎన్నికల బరిలో దిగాల్సిందేనంటు న్నారు. పార్టీ తనకే టికెట్ ఇస్తుందన్న ధీ మా లో ఉన్నా రు. ముదిరాజ్ సామాజిక వర్గంలో బల మైన నాయకుడుగా ఉన్న నీలం మధు నియోజక వర్గమంతటా సేవా కార్యక్ర మాలు చేస్తూ ప్రజలకు దగ్గరయ్యారు. ఆర్థిక, అంగబలం ఉన్న ఆయన ఈ సారి ఎమ్మెల్యేగా పోటీ చేయడం అనివార్యం అని ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు. పార్టీ టికెట్ వస్తుందని, రాని పక్షంలోనైనా పోటీ చేసే ఛాన్స్ ఎక్కువని చెబుతున్నారు. ఇక ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మూడో సారి హ్రాటిక్ కొడతానన్నట్లు ఉన్నారు. నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించి పనిచేస్తున్నారు. సేవా కార్యక్రమాల్లోనూ దూసుకుపోతున్నారు. వీరిద్దరిలో ఎవర్ని ఎంచుకోవాలనేది బీఆర్ఎస్ అధినేతలకు ఓ చిక్కు సమస్యగా మారిందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. ఎవర్ని కాదన్నా పార్టీకి నష్టం తప్పదంటున్నారు.

'కాట' వర్సెస్ 'గాలి'





కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ సారి గెలిచి తీరాలన్నట్లుగా ఉన్నారు. ఆయన నిత్యం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. రాహుల్ పాదయాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుంది. కాట శ్రీనివాస్ గౌడ్‌కు టికెట్ వస్తుందనే ధీమాలో ఆయన అనుచరులు కార్యక్రమాలు చేస్తున్నారు. నియోజకవర్గమంతటా పట్టు ఉండడమే కాకుండా గత ఎన్నికల్లో ఓడిపోయారనే సానుభూమి కలిసివస్తుందనే చర్చ కాంగ్రెస్‌లో వినిపిస్తుంది. మరో పక్క గత ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిన గాలి అనిల్‌కుమార్ కూడా నియోజకవర్గంలో పట్టుకల్గి ఉన్నారు. టికెట్ రేసులో ఉన్నారు.

చెరకు రైతులకు ప్రతిపైసా చెల్లించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవ తెలంగాణ-సంగారెడ్డి

జహీరాబాద్ ట్రైడెంట్ చక్కెర కర్మాగారం యాజమాన్యం రైతులకు చెల్లించాల్సిన బకాయిలు ప్రతి పైసా చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ చాంబర్లో చెరుకు రైతులకు చెల్లించాల్సిన బకాయిలు, చెల్లింపులు, కంపెనీ కార్మికుల సమస్యలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ రమణ కుమార్‌తో కలిసి కంపెనీ యాజమాన్యం, చక్కెర, కార్మిక శాఖల అధికారులు, కార్మిక సంఘం ప్రతినిధిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరుకు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని,రైతులకు ఏలాంటి నష్టం జరగరాదన్నారు.చెక్కర అమ్మిన వెంటనే వచ్చిన డబ్బు మొత్తాన్ని రైతులకు చెల్లించాలని కంపెనీ యాజమాన్యంకు ఆదేశించారు. కంపెనీకి రైతులు ఇచ్చిన చెరకు ఎంత,ఇప్పటివరకు చెక్కర ఉత్పత్తి ఎంత ,స్టాక్ ఎంత ఉంది,రైతులకు చెల్లించాల్సినది ఎంత ఆయా వివరాలు మొత్తం అందుబాటులో ఉండాలని చక్కెర శాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా స్టాక్ వెరిఫికేషన్ జరగాలని, ఫిజికల్ గా చెక్కర బ్యాగులను పరిశీలించాలని సూచించారు. స్టాక్ డైవర్ట్ కాకుండా చూడాలని, పూర్తిస్థాయిలో పర్యవేక్షించి రైతులకు చెల్లించాల్సిన బకాయలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు చక్కెర అమ్మకుండా అడ్డుపడరాదని, కార్మికులకు ఏ సమస్యలు ఉన్నా లేబర్ శాఖ డిప్యూటీ కమిషనర్ కు తెలియజేయాలన్నారు. అప్పటికి పరిష్కారం కానట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కార్మిక సంఘం ప్రతినిధులకు సూచించారు. ఫ్యాక్టరీ ఉద్యోగుల పిఎఫ్ కు సంబంధించి చట్టబద్ధ రక్షణ ఉందని తెలిపారు. మరణించిన ముగ్గురు కార్మికులకు సంబంధించిన ఎక్స్‌గ్రేషియా వెంటనే చెల్లించాలని, కార్మికుల ఇన్సూరెన్స్ కు సంబంధించిన ప్రీమియం చెల్లింపులు సకాలంలో కట్టాలని కంపెనీయాజమాన్యానికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ముందు చెల్లింపులు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కంపెనీ యాజమాన్యం, ఉద్యోగులు సమన్వయ సహకారాలతో కంపెనీ మనుగడ కొనసాగేలా పనిచేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జహీరాబాద్ సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, చక్కెర శాఖ సహాయ కమిషనర్ రాజశేఖర్, డీఎస్పీ, సి ఐ, కార్మిక సంఘం ప్రతినిధులు రాములు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సంఘాలలో సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

నవ తెలంగాణ-సంగారెడ్డి: జిల్లాలో మత్స్య సహకార సంఘాలలో కొత్త సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్లో మత్స్యశాఖ అధికారులతో మత్స్య సంఘాలలో కొత్త సభ్యత్వ నమోదు పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్స్య సహకార సంఘాలలో కొత్త సభ్యులను చేర్చడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 4930 మంది కొత్త సభ్యుల నమోదుకు గాను ఇప్పటివరకు 1626 మంది నమోదయ్యారని, లక్ష్యాన్ని పూర్తి చేయడంలో సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ నెల 31వ తేదీలోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ప్రత్యేక క్యాంప్ లు నిర్వహించి సభ్యత్వం పొందేలా మత్స్యకారులను ప్రోత్సహించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా మత్స్య శాఖ ఏడి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాణిక్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం



నవ తెలంగాణ-హత్నూర

విద్యారంగ సమస్యలు పరిష్కారం కావాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డిని గెలిపించుకుందామని టీఎస్‌యూటీఎఫ్ కోశాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. రంగారెడ్డి హైదరాబాద్ మహబూబ్నగర్ యూటీఎఫ్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుందామని గురువారం హత్నూర మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్లు బదిలీల ప్రక్రియను వెంటనే రీషెడ్యూల్ చేయాలని నూతన పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసి పెండింగ్లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ ఖాళీ పోస్టును భర్తీ చేసి డీఎస్సీ నోటిఫికేషన్ విడు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాణిక్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సింహాచలం, జిల్లా నాయకులు శివశంకర్,రాజు, లీలాకుమారి, నర్సింలు, కార్యదర్శి అరుణ శ్రీ, రామరాజు, భీమ్రావు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో చేసిన సేవలకు గుర్తింపు



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 4న లైన్ మ్యాన్ దినోత్సవం సందర్భంగా ఇటీవల ఢిల్లీలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ నుంచి అవార్డు పొందిన లైన్‌మ్యాన్ కె.ఈశ్వర్ రెడ్డిని మంత్రి హరీశ్‌రావు అభినందించారు. సిబ్బంది కష్టపడి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

వీఐపీలు వస్తే సన్మానాలుమాని సమస్యలు చెప్పండి

మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చందన



నవతెలంగాణ -పాపన్నపేట

వీఐపీలు వస్తే శాలువాలు కప్పడం, సన్మానాలు చేయడం మానుకొని సమస్యలు విన్నవించడం నేర్చుకుందామని మండల పరిషత్ అధ్యక్షురాలు చందనా ప్రశాంత్ రెడ్డి సూచించారు. గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా సర్పంచ్లకు నిధులు రాక పడడానికిపాట్లు పడుతున్నట్లు వెల్లడించారు. పాపన్నపేట, ఆరేపల్లి, ఎల్లాపూర్, మల్లంపేట, డాక్య తండా, నర్సింగ్ రావు పల్లి తదితర గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ ఆరు నెలలుగా ఎలాంటి నిధులు మంజూరుకాక పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లలో డీజిల్ కూడా పోసే పరిస్థితి లేదని తెలిపారు. అధికారులు చీటికిమాటికి గ్రామాలను సందర్శిస్తూ పారిశుద్యం లేకుంటే సర్పంచులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి జోక్యం చేసుకుంటూ గ్రామాలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు రాగానే శాలువాలు కప్పుతూ సన్మానాలు చేస్తూ, సెల్ఫీలు దిగుతూ సంతోషపడడం మానుకొని తమ సమస్యలు తెలియజేయడం నేర్చుకుందామని సూచించారు. ఎంపీడీవో జగదీశ్వర చారి జోక్యం చేసుకుంటూ ప్రభుత్వం నుండి నిధులు రాగానే పంచాయతీలకు అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఎల్లాపూర్ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని పంచాయితీలలో నిధులు ఉన్నప్పటికీ ఫ్రీజింగ్ చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో కొన్నిఅంగన్వాడి కేంద్రాలు సరిగా నడవడం లేదని, అధికారుల పర్యవేక్షణ సరిగాలేదని డాక్య తాండ సర్పంచ్ హీరోలాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుబేరుడు, ఆరేపల్లి సర్పంచ్ శ్రీనాథరావు మాట్లాడుతూ మండల విద్యుత్ ఏఈ ప్రజాప్రతినిధుల ఫోన్లు సైతం లేపడం లేదని ప్రతి దానికి డి ఈ ని అడగండి అంటూ చెప్పడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు. పాపన్నపేట సర్పంచ్ గురుమూర్తి గౌడ్ మాట్లాడుతూ పాపన్నపేటలో రోడ్డు ప్రక్కనే ఐరన్ పోల్స్ ఉన్నప్పటికీ వాటిని తీయాల్సిందిగా ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసినా కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

బలవంత భూసేకరణ వెంటనే ఆపాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవ తెలంగాణ-సంగారెడ్డి

పటాన్చెరు మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న బలవంత భూసేకరణ వెంటనే ఆపేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి కేకే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పటాన్చెరు మండలం లగ్దారం గ్రామంలో క్వారీల, క్రషర్ల పేరుతో పేదల అసైన్మెంట్ భూములను గుంజుకొని అప్పనంగా కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. తక్షణమే పేదల భూములను పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వస్తున్న క్వారీ, క్రషర్లను నిలిపివేయాలన్నారు. పెద్దకంజర్ల గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములను గుంజుకొని లాజి స్టిక్ కంపెనీలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే రైతుల భూములను రైతులకు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి .యాదవ రెడ్డి, నాయకులు అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూనిర్వాసితులకు పరామర్శ



నవతెలంగాణ ములుగు

ములుగు మండలంలోని ఆర్ ఎం ఆర్ కాలనీ మామిడియాల భూ నిర్వాసిత కుటుంబాలను మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత రేణుక చౌదరి గురువారం పరామర్శించారు. అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడి వారంలోగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామన్నారు. కరీంనగర్ బహిరంగ సభకు మాజీ కేంద్రమంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత రేణుక చౌదరి వెళ్తూ మార్గమధ్యలో ములుగు మండలం వరండార్ కాలనీ మామిడాల గ్రామంలోని భూ నిర్వాసితులను పరామర్శించారు. వారికి ఇచ్చిన ఇళ్లను పరిశీలించి భూ నిర్వాసిత కుటుంబాలకు ఇచ్చిన ఇల్లు చాలా చిన్నదిగా ఇబ్బందిగా ఉందని నాలుగేళ్లుగా ఇలాంటి ఇళ్లలో ఉన్నారంటే బాధాకరమని, కేసీఆర్ ఇటువంటి ఇళ్లలో ఉంటాడా అన్నారు. వీళ్ల దగ్గర ఆరు లక్షల కొనుక్కుని 80 లక్షలకు భూములు అమ్ముకున్నారని తెలిపారు. మీ ఇంటివాస్తు కోసం రిజర్వాయర్ కట్టుకున్నావని ముఖ్యమంత్రిని ఎద్దేవా చేశారు. ఇంతమంది ఆడవాళ్ళని ఇబ్బందులకు గురి చేసినందుకు ఈ పాపం ముఖ్యమంత్రిని చుట్టుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చెప్పే సొల్లు కబుర్లకు ఇక్కడి ప్రజల కష్టాలని నేను వీడియోలు తీసి కేంద్రానికి పంపిస్తానని అన్నారు. నిర్వాసితులకు వారం రోజుల్లోగా పరిహారం అందజేసి ఇచ్చిన మాట ప్రకారం అన్ని వసతులు కల్పించేలా చూడాలన్నారు

అనర్హులను తొలగించాకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్మించి ఇస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో అనర్హులను తొలగించాకే వాటిని ప్రారంభించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేసినా జిల్లా కలెక్టర్,ఆర్డీవో, సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ డబుల్ బెడ్రూంలో అనర్హులను తొలగించాకే ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొహెడ కొమురయ్య, మండల కార్యదర్శి అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్, మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,ఎండి కుధురత్ అలీ,అందే సంపత్, మహిళా సమాఖ్య నాయకురాలు రాయిళ్ళ శోభ,పోన్నల స్వప్న, అందే మంజుల, మహ్మద్ రసీద బేగం, దొంతరవేని రాజవ్వ,ఇరుగు సంధ్య,మాడ తులసి తదితరులు పాల్గొన్నారు.

మగ సంతానంలేదని పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజాక్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కాశీపూర్ తండాకు చెందిన లౌడియా శాంత(24)కి కాశీపూర్ తండాకు చెందిన లౌడియా రామ్‌చందర్‌తో ఎనిమిది సంవత్సరాల క్రితం పెళ్లి అయింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం. మగసంతానం లేదనే బాధతో పాటు అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెందిన శాంత బుధవారం పురుగుల మందు సేవించారు. అపస్మారక స్థితికి చేరడంతో చికిత్స నిమిత్తం రామంపేటలోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం సుచిత్ర లోని రష్ హాస్పిటల్ కు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పిల్లల భవిష్యత్తు దృశ్యా పిల్లల వారి మామ మాలావత్ మహేందర్ పేరుమీద రామచందర్‌కు సంబంధించిన రెండు ఎకరాల భూమిని రిజిస్టర్ చేయడానికి నిర్ణయించారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన తర్వాతనే పోస్ట్మార్టం చేయడానికి ఒప్పుకుంటామని తెలుపడంతో శవ పోస్టుమార్టం నిమిత్తం రేపటికి వాయిదా పడినట్లు గ్రామస్తులు తెలిపారు.


పీస్ అవార్డు అందుకున్న సజ్జాద్ ఖాన్



నవతెలంగాణ-సంగారెడ్డి

అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభ సందర్భంగా ఇస్లామిక సెంటర్ లో సద్భావన ఫోరమ్ సంగారెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సద్భావన పీస్ అవార్డు కార్యక్రమంలో సంగారెడ్డి మునిసిపల్ చైర్పర్సన్ బొంగుల విజయలక్ష్మికి గజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు జడ్పీహెచ్ఎస్ గొల్లపల్లి ఎం.దాక్షయిని శాలువాతో సన్మానించారు. ప్రశంసాపత్రంతో పాటు షీల్డ్ బహుకరించారు. ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జే ఐ హెచ్ ఎండి. సాధిఖ్ అహేమద్, సద్భావన ఫోరమ్ సంగారెడ్డి అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎండి. మొయిజుద్దీన్, జేఏసీ,ఖిద్మత్ బ్యాంక్ అధ్యక్షులు. ఎంజె.అన్వర్, జమాతే ఇస్లామిక్ సంగారెడ్డి అధ్యక్షులు.సలాఉద్దీన్ బాబర్, రాష్ట్ర యువజన సంఘాలు అధ్యక్షులు. కూన వేణు, అథర్ మోహిద్దీన్ షాహేద్, జమాత్ ఇస్లామిక్ మీడియా కార్యదర్శి. షైక్ మహేబూబ్ పాల్గొన్నారు.

మున్సిపల్ డీఈఈపై కౌన్సిలర్ ఆగ్రహం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ మున్సిపల్ కార్యాలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్ సమస్యలను విన్నవిస్తే స్పందించడం లేదని 29వ వార్డు కౌన్సిలర్ రుక్మిణికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో కలిసారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 3 నెలల నుంచి డీఈఈకి ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదన్నారు. మూడు నెలల నుండి వార్డులో రోడ్డు పనులు ఆపివేశారన్నారు. ఆఫీసు కు వచ్చి చెప్పినా సిబ్బందిని పంపిస్తామని అంటున్నారని అన్నారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరా సరిగ్గా రావడం లేదని పలుమార్లు డీఈఈకి చెప్పామని, పనులు విషయంలో ఎన్ని సార్లు చెప్పిన డీఈఈ పట్టిచ్చుకోవడం లేదని అన్నారు. కౌన్సిలర్ గా మేము ఉండి ఎందుకు కౌన్సిల్ సమావేశం రావడం ఎందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ కౌన్సిలర్ ను బల్దియా అధికారులు చిన్న చూపుచూస్తున్నారని ఆవేదన చెందారు. ప్రజల చేత ఎన్నికోబడ్డ కౌన్సిలర్ గా మాకు అధికారులు గుర్తింపు ఇవ్వడం లేదని అన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సెయింట్ ఆంథోనీ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-సంగారెడ్డి



37 సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సంగారెడ్డి జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జట్టుకు స్థానిక శాంతినగర్ లో గల సెయింట్ ఆంథోనీ ఉన్నత పాఠశాల విద్యార్థి అనిరుద్ ఎంపికయ్యారు. ఈ పోటీలు ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలోని ఆర్మూర్ లో 10 నుండి 12 వరకు జరగనున్నాయి. విద్యార్థిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ ఈదర సాల్మన్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కర్ణాకర్ రెడ్డి,జయబాలరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ అరుణారెడ్డి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయ బృందం విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి



శుక్రవారం 10 మార్చి 2023

సీఎంఆర్‌ఎఫ్ పేదలపాలిట వరం

నవతెలంగాణ దుబ్బాక రూరల్



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు నిరుపేద కుటుంబాలపాలిట వరంగా మారాయని జడ్పీటీసీ కడతల రవీందర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని గంభీర్పూర్ గ్రామానికి చెందిన బి రాజనర్సు, నరసయ్యకు రూ.18,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం సర్పంచ్ కరికే భాస్కర్ తో కలిసి జడ్పీటీసీ అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాచమైన బాలయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి మహిపాల్ రెడ్డి, శెట్టి కృష్ణంరాజు, లక్ష్మణ్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ



నవతెలంగాణ మునిపల్లి

మండలంలో బోడిషట్ పల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంలో భాగంగా కంటి కంటి పరీక్షలు చేసుకున్న వారికి కంటి అద్దాలను సర్పంచ్ కుమ్మరి వనిత పాండు అందజేశారు. కెసిఆర్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే ప్రభుత్వం, కంటి చూపు మందగించిన వారికి స్పష్టంగా చూచేలాగా కంటి అద్దాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ ప్రభుత్వం, కన్న కొడుకు కైనా నా చూపు మందగించింది నేను దవఖానకు వెళ్లి పరీక్ష చేసుకుంటాను అని కొడుకు పై ఆధారపడిన అవసరం లేకుండా కెసిఆర్ ప్రభుత్వం ఉచితంగానే ఇంట్లో పెద్ద కొడుకులా ప్రతి వారి అవసరాలు తీరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా సిబ్బంది వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లారెడ్డి కాలనీ, ఎన్.ఆర్.ఐ శ్రీనివాస్ నగర్, ఎస్.ఎల్.ఎన్ హెూమ్స్, సృజన లక్ష్మీ నగర్ కాలనీలలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్టింగ్ చేసిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ లావణ్య శశిధర్‌రెడ్డి, వారు మాట్లాడుతూ మహిళలు ముందుండాలని మహిళ సాధికారతను సాధించాలని నేటి బాలికలు రేపటి మహిళా శక్తులు ఎదగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీల మహిళలు పాల్గొన్నారు.

15 నుంచి ఒంటి పూట బడులు

నవతెలంగాణ-నంగునూరు

జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించాలన్నారు. ఒంటిపూట బడి సమయాల్లో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని కోరారు. ఏప్రిల్ 25నుండి పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నారు.

అంధుల జీవితాల్లో వెలుగు నింపడమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

అంధుల జీవితాల్లో వెలుగులు నింపడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని రామేశ్వరంపల్లి సర్పంచ్ పల్లె సుగుణ సుదర్శన్ అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బురుపేట మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో గురువారం కంటి వెలుగు కేంద్రాన్ని గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కూడవెల్లి దేవాలయ చైర్మన్ పూజారి చంద్రం,మాజీ చైర్మన్ కాశీరెడ్డి యాదవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,కంటి వెలుగు కేంద్రం ప్రోగ్రామ్ ఆఫీసర్లు, అంగన్వాడీలు, ఆశాలు,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు యాదగిరి, గ్రామస్తులున్నారు.

రేషన్ డీలర్ నియామక పత్రం అందజేత



నవతెలంగాణ -ఝరాసంగం

మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామ నూతన రేషన్ డీలర్‌గా శివకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ శ్రీనివాస్,నయాబ్ తహసిల్దార్ రాజిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ దుకాణంలో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. నియామక పత్రం అందించిన వారిలో గిర్దవర్. రామారావు, సీనియర్ అసిస్టెంట్ యాసిన్, సర్వేయర్ లాల్ సింగ్ తదితరులు ఉన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులుగా రమేష్‌గౌడ్



నవతెలంగాణ-మునిపల్లి

కల్లు గీత కార్మిక సంఘం మునిపల్లి మండల శాఖ అధ్యక్షునిగా సిరిపురం రమేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రమైన మునిపల్లి లో గురువారం జరిగిన సమావేశంలో రమేష్ గౌడ్ అధ్యక్షుడిగా కమిటీ సభ్యులుగా మల్యాపురం చంద్రయ్య, తమ్మలి చంద్రయ్య, నరసింహ గౌడ్, యాదయ్య గౌడ్, లక్ష్మణ్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యలకు ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

365 రోజులు మురుగులోనే ప్రయాణం

- కుంటలను తలపిస్తున్న మురుగు
- ప్రశ్నించేతత్వం లేని పాలకవర్గం
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- నెలలు గడిచినా ఏర్పాటుకాని సాధారణ సమావేశం
- అధికారుల ఉదాసీనతపై ప్రజలు ఆగ్రహం





నవతెలంగాణ - ఝరాసంగం

ఇంటి పన్ను వసూళ్లలో ఉన్న శ్రద్ధ పారిశుధ్య నిర్వహణను చేపట్టడంలో మాత్రం అధికారులు మర్చిపోయారు. దీంతో కాలనీల్లో కంపుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన మురికి కాలువలు లేక ఇండ్ల మధ్యలో, రోడ్లపై మురుగునీరు నిలవడంతో అవస్థలు పడుతున్నారు. పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు చూపడం లేదని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోని ప్రజాప్రతినిధులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పొట్టిపల్లీ గ్రామంలోని ప్రధాన రహదారిలో 365 రోజులూ మురుగు నిలిచే ఉంటుంది. ఈ నీటిలోనే ప్రయాణికులు వెళ్తున్న పరిస్థితి ఉంది. స్థానిక అధికారులు ఆ మరుగునీటిలోనే వెళ్తున్నా ఏమీ పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం. పల్లెలే పట్టణాలకు పట్టుగొమ్మలు. అలాంటి పల్లెల్లో జీవనం సాగించే ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలను కల్పించి పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆరోగ్యాన్ని రక్షించి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడడమే తమ ప్రభుత్వ ధ్యేయమని తమ బహిరంగ ప్రసంగాల్లో ప్రజాప్రతినిధులు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ వాస్తవానికి పల్లెల్లో పారిశుధ్యం లోపించి ఎక్కడ చూసినా మురుగునీరు దర్శనమిస్తోంది. దోమలు వృద్ధి చెంది ప్రజలపై దాడి చేస్తుండడంతో అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ ప్రధాన రహదారిపై ప్రతి రోజూ ఎల్గోయి గ్రామ ప్రజలు కూడా జహీరాబాద్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తారు. ఈ పొట్టిపల్లి గ్రామంలో 365 రోజులూ రోడ్లపై మురికికుంటలు దర్శనమిస్తున్నాయి. ఏ కాలంలో చూసిన పొట్టిపల్లి ఊరి ప్రారంభం నుంచి చివరిదాకా రోడ్లపైనే మురికి కుంటలు దర్శనమిస్తూ ఉండడంతో పాటు ఊరు దాటాలంటే చాలా ఇబ్బందులు గురవుతున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యపై ఎవరు కూడా స్పందించకపోవడం అధికారులు నవ్విపోదురుగాక నాకేంటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ అవసరాల నిమిత్తం పట్టణ ప్రాంతాలకు రావాలంటే వాహనదారులు ఈ మురికి కుంటలను దాటుకుంటూ రావాలి. గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లపైనే మురికి నీరు పారుతుంది. పీ ఆర్ ప్రధాన రోడ్డు పై నిత్యం మురికి నీరు నిల్వ ఉండి ఆ నీటిపై దోమలు వృద్ధి చెంది గ్రామస్తులను రోగాల బారిన పడేస్తున్నాయి. రోడ్లపై మురికి నీటిని నిల్వ ఉండకుండా చూడాలని గతంలో అధికారులు పనులు కూడా చేయించారు. అయితే ఫలితం మాత్రం శూన్యం. అలాగే మురుగునీరు నిలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురికి నీరు రోడ్లపై ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామస్తులను రోగాల బారిన పడకుండా కాపాడాలని కోరుతున్నారు.



షోకాజ్ ఇచ్చినా తీరు మరలే!

గత నెల 24వ తేదీన మొక్కల నిర్వహణ సరైన విధంగా లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీడీవోకు షో కాజ్ నోటీసు ఇవ్వడంతో పాటు పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు వేశారు. ప్రభుత్వం ఉన్నత ఆశయంతో పని చేస్తూ వివిధ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అవి ప్రజలకు చేరువ అయ్యే విధంగా అధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉంది. పంచాయతీ కార్యదర్శులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలోనే బస చేయాలని నూతన పంచాయతీ రాజ్ చట్టం స్పష్టం చేస్తుంది. కానీ ఇక్కడి ఎంపీడీవో తో పాటు మిగిలిన అధికారులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరించడం పై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల నుండి ఫ్లూ వ్యాధులు అనేవి విపరీతంగా పెరుగుతున్నాయని వివిధ సర్వేలు తెలుపుతున్న గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సాధించలేకపోతున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా గ్రామాలలో సురక్షిత మంచినీటి ట్యాంకులను ప్రతి నెల శుభ్రం చేయాల్సి ఉండగా ఏ ఒక్కరు కూడా ఆ నిబంధనను పాటించడం లేదు. సాధారణ సర్వసభ్య సమావేశం గత నెల 15 న జరగాల్సి ఉండగా కోరం లేక వాయిదా పడింది.ఈ సమావేశం వాయిదా పడి దాదాపు 20 రోజులు గడుస్తున్న నేటికీ దీనిపై ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది. గ్రామాలలో నెలకొన్న తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్న ఈ సమావేశం ప్రజా ప్రతినిధులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కానీ అధికారులు తమకు ఏమి పట్టనట్టు వ్యవహరించడం దేనికి సంకేతం అని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

వచ్చే 90 రోజులలో జనరల్ బాడీ సమావేశం



గత నెలలో ఏర్పాటు కావాల్సిన జనరల్ బాడీ సమావేశం కోరంలేక వాయిదా పడింది. వచ్చే 90 రోజులలో ఎంపీపీ ఆదే శాలతో ఎప్పుడైనా సమావేశాన్ని నిర్వహించొచ్చు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

- సుజాత ఎంపీడీవో, ఝరాసంగం

ఎమ్మెల్యే జిఎంఆర్ చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్థానిక ఎస్సీ కాలనీలో ఏళ్ల తరబడిగా ఉన్న లెవెన్ కె.వి విద్యుత్ సమస్య పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ సహకారంతో సమస్య తీరిందని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. జిన్నారం మండల కేంద్రంలోని గత 25 సంవత్సరాల నుండి జిన్నారం ఎస్సీ కాలనీ గుండా ఏర్పాటైనటువంటి లెవెన్ కె.వి కరెంట్ లైన్ ద్వారా కాలనీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్న తీరును బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్,స్థానిక సర్పంచ్ అంతి రెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ నీలం సంజీవ,గ్రామపంచాయతీ పాలకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు సమస్య పరిష్కారానికై సంబంధిత విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ క్రమంలోనే స్థానిక ఎస్సీ కాలనీలో లెవెన్ కె.వి విద్యుత్ వైర్ల సమస్య కు సంబంధించి గురువారం రోజు ఎస్సీ కాలనీ గుండా వెళ్తున్న లెవెన్ కెవి డైవర్షన్ పనులను విద్యుత్ అధికారులు నిర్వహించారు.ఈ పనులను రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఏర్పుల లింగం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట నరసింహారావు,జోగు వెంకటేష్,విద్యా కమిటీ చైర్మన్ ఏర్పుల భాస్కర్,ఏర్పుల శేఖర్, నరసింహ, నర్సింలు, ఏర్పుల గోపాల్ లు పర్యవేక్షించారు.విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది విద్యుత్ సంబంధిత పనులు చక్కదిద్దారు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి,విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



చియోంగ్జు (కొరియా) వర్సిటీతో గీతం అవగాహన

నవతెలంగాణ - పటాన్‌చెరు



హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, కొరియాలోని చియోంగ్జు విశ్వవిద్యాలయంతో గురువారం ఐదేళ్ల పాటు అమలులో ఉండే రెండు అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతారామయ్య, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్, చియోంగ్జు విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ యోంగ్ జిన్ చుంగ్లు ఈ అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేశారు. జేఎన్టీయూ హైదరాబాద్ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ కె. రాజగోపాల్, ఆర్కిమెడిస్ గ్రీన్ ఎనర్జీ సీఈవో సూర్యప్రకాష్ గజ్జల, కిమ్ ఇన్ హెూ, కొరియాలోని ఈఎస్సీవో-ఆర్డీఏసికి చెందిన యాంగ్, కిమ్, ఇన్వెంటర్ రెన్సస్ మెరిమేట్యూస్, కొరియా పరిశోధనా ప్రాజెక్టు ప్రధాన పరిశోధకుడు బ్రేక్ జూన్ హెూలతో పాటు ఇరు వర్సిటీలకు చెందిన పలువురు అధికారుల సమక్షంలో ఈ అవగాహన కుదిరింది. చియోంగ్జు, గీతం విద్యా సంస్థల మధ్య సహకార సంబంధాలను ఏర్పరచుకోవాలని, పరస్పర ప్రయోజనకరమైన సహకారం అందజేసుకోవాలని, రెండు సంస్థలు, రెండింటిలో అధ్యయనం చేసిన ఏ విభాగంలోనైనా సహకారాన్ని ప్రోత్సహించాలని అంగీకరించాయి. పరస్పరం ఆసక్తి ఉన్న సమాచారం-పదార్థాల మార్పిడి, అకడమిక్, అడ్మిని స్ట్రేటివ్ సిబ్బంది, పరిశోధనా సిబ్బందిని పరస్పరం మార్చుకోవాలనే అంగీకారానికి వచ్చాయి. విద్యార్థుల ఇంటర్ షిప్ తో పాటు విమాన సాంకేతిక సమాచారాన్ని పరస్పరం ప్రోత్సహించుకోవాలని నిర్ణయించాయి. అనంతరం కొరియా బృందం గీతం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడంతో పాటు, కొరియా ప్రభుత్వ సహకారంతో గీతమ్ చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టు పురోగతిని సమీక్షించింది.

గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

నవతెలంగాణ-మిరుదొడ్డి



గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు , సర్పంచ్ లక్ష్మి అన్నారు. గురువారం పెద్ద చెప్యాల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యులతో కలిసి ఎంపీపీ గజ్జల సాయిలు, సర్పంచ్ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడంతో పాటు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద ప్రజలకు కంటి వెలుగు ద్వారా వైద్య సేవలను నిర్వహించడం అర్హనీయమన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమీనా, సర్పంచ్ లు లక్ష్మి యాదగిరి, బాల్ నరసింహులు, ఎంపీడీవో రాజిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగం, అంజిరెడ్డి పలువురు పాల్గొన్నారు.

నూతన దంపతులను ఆశీర్వాదం

నవతెలంగాణ-నారాయణఖేడ్



ఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మహేష్ పెళ్లి కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను జేపీసీ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జి విట్టల్ జర్నలిస్టులు గోపి, వీరారెడ్డి ఆశీర్వదించారు. బంధుమిత్రులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: AT JOGIPET
O.S. No. 169 of 2022
Beween:
SMT KANSANPALLY KAVITHA, ...PLAINTIFF
AND
MASANPALLY RAMULU @RAMAIAH and others ...Defendants
To
D.I **MASANPALLY RAMULU @RAMAIAH,**
S/o. Late M. Chennaiah, Aged about 48 years, Occ: Agriculture, R/o. H.No.1-47/1, Dakoor Village, Andole Mandal, Sangareddy District - 502270.

Whereas the above-named Plaintiff has filed the above suit against you for Suit for Partition and Separate possession of agricultural land admeasuring Ac. 1.2750 Gts., in Sy.No.308/AA situated at Dakoor Village, Andole Mandal, Sanga Reddy District, and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed on the 15th day of March, 2023, at 10-30 a.m. before the said Court, failing which the above Suit will be decided against you.

//BY ORDER OF THE COURT//
SARA VENKATESHAM
Advocate
#5-14, Ramsanpally Village
Andole Mandal, sanga Reddy District.
Cell: 9666 66 9972
Varma9venkat@gmail.com
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE MEDAK DIST. AT NARSAPUR
O.S.No. 246 OF 2021
BETWEEN:
Cheeguri Beeraiah & Others. ...Plaintiffs
AND
Md. Amar Bin Ali & Others ...Defendants.
TO,
1). Smt. Ameerunnisa Begum W/o Late: Ali Bin Ahmed age 90 years, occ: Household,
2). Sri. Md.Salam Bin Ali S/o Late:Ali Bin Ahmed, age 50 Years, Occ: Business,
3). Sri. Md.Abdulla Bin Ali S/o Late:Ali Bin Ahmed, age 45 Years, Occ: Business,
4). Sri. Md. Mohsin Bin Ali S/o Late: Ali Bin Ahmed, age 43 Years, Occ: Business,
5). Md. Syed Bin Ali S/o Late: Ali Bin Ahmed, age 41 Years, Occ: Business,
6). Smt. Hazeera D/o Late:Ali Bin Ahmed, age 39 Years, Occ: Housewife,
7). Shahana D/o Late:Ali Bin Ahmed, age 37 Years, Occ: Housewife, all are R/o Awancha Village, Narsapur Mandal, Medak dist.
..proposed respondents/defendants.

Please take notice that the plaintiffs filed suit for specific performance of agreement of sale in respect of suit schedule "A & B" property i.e., Sy.No. 150/LU, Ext: 0-08 Gts, and Sy.No. 151/LU, Ext: 0-10 Gts, situated at Awancha village Narsapur mandal, Medak dist, you are the defendants No. 2 to 8 in this case, the case is coming for your appearance and posted on dt: 13.03.2023

Therefore your are hereby informed to appear in the above case on dt: 13.03.2023 at 10:30 AM either in person or through an advocate failing which the matter will be adjudicated on the available record on merits.

(BY ORDER OF THE COURT)
K.A.SREENIVAS
ADVOCATE
NARSAPUR, MEDAK DIST

పేదలకు చేయూతనందించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

పేద ప్రజలకు చేయూతను అందించడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని సామాజిక సేవకురాలు, ఇందుప్రియల్ అంగన్వాడి టీచర్ సుల్తానా ఉమర్ అన్నారు. మిరుదొడ్డి మండలం లింగుపల్లి గ్రామానికి చెందిన రాజు, మిరుదొడ్డి గ్రామానికి చెందిన మద్దెల అంజయ్య కూతుర్ల వివాహానికి పుస్తె మట్టెలు, నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని వెల్లడించారు. మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరు పేద కుటుంబాలకు చేయూతను అందించాలని కోరారు. సామాజిక సేవకురాలు సుల్తానా ఉమర్ దంపతులు నిరుపేద కుటుంబాలకు చేస్తున్న సహాయ సహకారాలు మరువలేనివని గ్రామస్తులు అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆపదలో ముందు ఉంటూ చేయూతను అందించడం అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే ఎంతోమందికి నిత్యావసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందజేసిన సుల్తానా ఉమర్ దంపతులకు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, మహేష్, ప్రవీణ్, రాజు, అశోక్, మల్లేశం, స్వామి గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమాన్ని రాష్ట్ర విద్య విద్యశాఖ బృందం పరిశీలించింది. ఈ పరిశీలనలో భాగంగా శాకారం, తునికి ఖల్సా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులను తొలిమెట్టు కార్యక్రమానికి సంబంధించిన విషయాలను ముఖ ముఖి నిర్వహించి తెలుసుకున్నారు. పాఠశాలలో స్పెషల్ క్లాస్ నిర్వహిస్తున్న సమయంలో స్నాక్స్ ఇస్తున్నారా లేదా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు బోధనపరమైన సమస్యలు ఏమైనా ఉన్నాయా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిశీలన బృంద సభ్యులు మాట్లాడుతూ. పదోతరగతి విద్యార్థులు శ్రద్ధతో చదివి వందశాతం ఫలితాలు తీసుకురావాలని, ఉపాధ్యాయులు వందశాతం హాజరై విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర విద్యాశాఖ సభ్యులు రాజురెడ్డి, ప్రసన్న కుమార్, అజయ్ రెడ్డి, ప్రశాంత్ కుమార్,నర్సింహ రెడ్డి, విద్యార్థులు, పాధ్యాయులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు టీఆర్ఎస్‌కేవీ ఐడీ కార్డుల పంపిణీ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని కానుకుంట, అనంతరం గుమ్మడిదల తదితర గ్రామాల ఆటో డ్రైవర్లకు టీఆర్ఎస్‌కేవీ ఐడెంటి కార్డులను సుమారు 50 మందికి సిజిఆ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పలువురి ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రమాదవశాత్తు మృతి చెందితె వారికి ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించామని తెలిపారు నిరుపేద కుటుంబాలకు చెందిన ఆటో డ్రైవర్ల టిఆర్ఎస్కెవిలో చేరి ఐడెంటి కార్డులను తీసుకోవాలని సూచించారు కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, నక్క వెంకటేశం గౌడ్, నర్సింలు, తుడుము శ్రీనివాస్, పద్మా రెడ్డి, లసంగల్ల యాదగిరి, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



నవతెలంగాణ జహీరాబాద్

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి. మహిళలను అన్ని రంగాల్లో సమానంగా, సమాన అవకాశాలు వచ్చేలా కృషి చేయాలి. మహిళలను అందరూ సమాన దృష్టితో చూడాలి' అని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ విజయలక్ష్మి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కిరణ్మయి అన్నారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి గారు, కిరణ్మయి మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు అన్ని అవకాశాలు అందేందుకు, అంది పుచ్చుకునేందుకు కృషి చేయాలని, మహిళల పట్ల చిన్నచూపు చూడకుండా సమాన దృష్టితో చూడాలని, మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రయత్నించాలని అన్నారు. జననంలో కావచ్చు, చదువులో కావచ్చు, ఆస్తి పంపకాల్లో కావచ్చు అన్ని రంగాల్లో అన్ని అవకాశాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అప్పుడే మహిళలు సమాజంలో సగభాగంగా ఉన్నందుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ఈ కార్యకమంలో అడ్వకేట్ శ్వేతా, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షాహిదా బేగం, చంద్రకళ నాయకులు శ్వేతా, లలిత, మీనా, పూలమ్మ, తదితరులు, మహిళలు పాల్గొన్నారు.

పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం


నవతెలంగాణ -గజ్వేల్




టీఎస్‌పీఆర్టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిఎన్నికల ప్రచారం నిమిత్తం గురువారం గజ్వేల్ మండలంలో జి.హెచ్.ఎస్, పాల్ టెక్నికల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ (బాయ్స్ గల్స్) మాడల్ స్కూల్, జెడ్.పి.జి.హెచ్.ఎస్ తదితర స్కూళ్లకు వెళ్లి ఓటరు స్లిప్స్ పంపిణీ చేశారు. ఓటుపై అవగాహన కల్పించారు. మొదటి ప్రాధాన్యత ఓటు ను చెన్న కేశవరెడ్డి కి వేయాలని సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు ఏ.శశీధర్ శర్మ,గజ్వేల్ మండల శాఖ అధ్యక్షుడు ఊడెం వేమారెడ్డికోరారు. వారితో పాటు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు హన్మంతరెడ్డి , రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి , జిల్లా కార్యదర్శి పి.వేంకటేశ్ గౌడ్ తోపాటు సీనియర్ నేతలు యం.డి గఫర్ , ప్రవీణ్ కుమార్, కత్తి వెంకన్న , తదితరులుపాల్గొన్నారు.

దేశపతి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండలం పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన నాయకులు బిఆరెస్ యూత్ విభాగం జిల్లా నాయకులు ఆలేటి సంతోష్ రెడ్డి నూతనంగా ఎమ్మెల్సీకి నామినేషన్ వేసిన దేశపతి శ్రీనివాస్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



మహిళా అధికారులకు సన్మానం



నవతెలంగాణ-మెదక్ రూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయాధికారి ఆశాకుమారి, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, ఉద్యాన అధికారి నర్సయ్య, డీఈఓ రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి పాల్గొన్నారు. రైతు సహాయ వేదిక ప్రతినిధులు డాకూరి వెంకటేశం, శంభు కుమార్, కుంట రాములు, సుభాష్, వివిధ మండలాల నుంచి సహాయ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు పాల్గొన్నారు

గీత ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మెదక్ రూరల్

మండల పరిధిలోని మంబోజిపల్లి గీత ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి గురుతర బాధ్యతలు నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ రామాంజనేయులు ప్రిన్సిపాల్ మాధవి రామాంజనేయులు మాట్లాడుతూ. అన్ని వృత్తులలోకల్లా ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైనదని పవిత్రమైనదని కొనియాడారు. ఆదేవిధంగా విద్యార్థి జీవితంలో కేంద్ర బిందువు ఉపాధ్యాయుడని ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తి చేపట్టబోయే వారికి స్వయంపరిపాలన ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఇంచార్జీలు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఆగని మట్టి అక్రమ రవాణా దందా





- చెలరేగిపోతున్న మట్టి వ్యాపారులు
- సమాచారం ఇచ్చినా పట్టించుకోని అధికారులు
- చిరు పరిశ్రమలను తలపిస్తున్న మట్టి వ్యాపారం
- రాత్రి వేళల్లో అక్రమ మట్టి దందా
- ఫారెస్టు నుంచి మట్టి తరలింపు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పరిశ్రమల ఏర్పాటు పేరుతో రాత్రి వేళల్లో అక్రమ మట్టి దందాను కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కొందరు అక్రమ మట్టి వాపారాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. ప్రతి రోజు అక్రమ మట్టి దందా కొనసాగుతున్నా అటు పోలీసులు కానీ, ఇటు రెవెన్యూ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. గ్రామస్తులు రాత్రి సమయంలో అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికి వారు కనీసం ఫోన్‌ను కూడా తీయడం లేదని, 100 కాల్‌కు సమాచారం ఇవ్వడంతో వచ్చిన కొందరు పోలీసులు వారి నుంచి అందినకాడికి దండుకుని ఎళ్లిపోతున్నట్టు గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక వేళ మట్టి టిప్పర్లను పట్టుకున్నా తూతూ మంత్రంగా జరిమానాలు వేసి వదిలేయడంతో మట్టి వ్యాపారులకు అది ఏమాత్రం జరిమానాలు కట్టినట్టు కూడా కావడంలేదు. వాల్టా చట్టం ప్రకారం ఒక సారి మట్టిని తరలిస్తూ దొరికిన టిప్పర్ మరోసారి దొరికితే అధిక జరిమానాను విధిస్తారు. మూడోసారి దొరికితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు యజమానిపై క్రిమినల్ కేసును నమోదు చేయాల్సి ఉంటుంది. కానీ మండలంలో ఎంతో కాలంగా అక్రమ మట్టి దందా కొనసాగుతున్నా వాహనాలను సీజ్‌చేసిన



దాఖలాలు మాత్రం లేవని గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. మండలంలోని కొండాపూర్ కేంద్రంగా పరిశ్రమలకు రాత్రి వేళల్లో అక్రమ మట్టిని తరలిస్తుండగా కొందరు గ్రామ ప్రజలు అధికారులకు సమాచారం ఇచ్చినా రాకపోవడంతో అక్కడికి వెళ్లి అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికి పలు మార్లు మట్టి వ్యాపారులకు ప్రజలకు గొడవలు జరిగినట్టు గ్రామస్తులు తెలుపుతున్నారు. పలు మార్లు రెవెన్యూ, పోలీసులు అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. రాత్రి అయితే చాలు పారిశ్రామిక వాడలో చిన్న పాటి గనులను తలపిస్తుంది. గత రెండు రోజుల క్రితం సుమారు నాలుగు హిటాచీలు, అరవై టిప్పర్లతో మట్టిని తరలిస్తుండగా గ్రామానికి



చెందిన వ్యక్తి అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అక్రమ మట్టి వ్యాపారులు దాడికి యత్నించినట్టు ఫోన్ ద్వార తెలిపారు. అనంతరం 100 నంబర్‌కు సమాచారం ఇవ్వగా వచ్చిన పోలీసులు అక్రమ మట్టి వ్యాపారుల నుంచి గూగుల్‌పే ద్వార డబ్బులు వేయించుకుని వెళ్లినట్టు గ్రామస్తుడు ఆరోపించారు. దాంతో పాటు అక్రమ మట్టిని ఫారెస్టు నుంచి అక్రమంగా దారిని ఏర్పాటు చేసుకుని పెద్ద పెద్ద చెట్లను సైతం నరికివేసి దారిని ఏర్పాటు చేసుకుని టిప్పర్ల ద్వార మట్టిని తరలిస్తున్నా కనీసం అటవీ అధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడం ఎంత వరకు సమంజసమని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా రాత్రి వేళల్లో జరుగుతున్న అక్రమ మట్టి వ్యాపారంపై నిఘా ఏర్పాటు చేసి మట్టి వాపారాన్ని అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-మెదక్ రూరల్

ఇంటర్మీడియెట్, పదవ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ అత్యంత జాగరూకతతో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, ఏ చిన్న పొరపాటు జరిగినా విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఇంటర్ పరీక్షలకు 13,616 మంది విద్యార్థులు

ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, మార్చి 15 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో 13,616 మంది విద్యార్థులు హాజరవుతున్నారన్నారు. ఇందులో మొదటి సంవత్సరంలో 6,999 మంది విద్యార్థులు, రెండవ సంవత్సరంలో 6,617 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ఇందుకోసం 31 కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రతి కేంద్రంలో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 31 మంది చీఫ్ సూపరింటెండెంట్లు , 31 మంది శాఖాధికారులతో పాటు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, నలుగురు సిట్టింగ్ స్క్వాడ్, ఐదుగురు కస్టడీయన్స్ టీములు ఏర్పాటు చేశామన్నారు. వీరు పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని అన్నారు. ప్రశ్న పత్రాల స్టోరేజికి 14 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

10వ తరగతికి 10,700 మంది విద్యార్థులు

ఏప్రిల్ 3 నుంచి 13 వ తేదీ వరకు ఉదయం 9 .30 గంటల నుండి మధ్యాన్నం 12. 30 గంటల వరకు జరుగు పదవ తరగతి పరీక్షలకు 10,700 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఇందుకోసం ఏ.బి.సి. సెంటర్లు గా పట్టణ పరిధిలో, పోలీస్ స్టేషన్ 8 కిలో మీటర్ల పరిధిలో, మిగతా ప్రాంతాలలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రశ్న పత్రాల స్టోరేజికి 16 పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సి.సి.కెమెరాల నిఘాలో నిర్వహించు ఇట్టి పరీక్షలకు 3 ఫ్లైయింగ్ బృందాలు, 17 సిటింగ్ స్క్వాడ్ , 19 కస్టోడియన్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. తమ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని డీఈఓ, ఇంటర్మీడియట్ అధికారులుసూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, డీఈఓ రాధాకిషన్, రామేశ్వర్ రావు, జిల్లా సైన్స్ అధికారి రాజీ రెడ్డి, విద్యుత్ ఎస్ ఈ శ్రీకాంత్, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ నవీన్ , పోలిసు, పోస్టల్,ఆర్.టి.సి. తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బద్దారం గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల పరిధిలోని బద్దారం గ్రామానికి చెందిన గాజు రవీందర్ (38) దారుణ హత్యకు గురికావడంతో గురువారం మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని బద్దారం గ్రామాన్ని సందర్శించి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం బద్దారం గ్రామానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి అక్కడి వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కాగా బుధవారం రాత్రి మృతుని వెంట ఆటోలో ప్రయాణిస్తున్న దొబ్బ భూమయ్యకు సైతం తీవ్ర గాయాలు కావడంతో అతన్ని సంగారెడ్డి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి వెంట ఉన్న మరో వ్యక్తి ప్రభాకర్ పరారీలో ఉన్నారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ సైదులు, అల్లాదుర్గం సిఐ జార్జ్, పేట ఎస్సై బాలరాజ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మెదక్ టౌన్

మనలను మనం ప్రోత్సహించుకుంటున్న సమయములో పురుషుల ప్రోత్సాహం సైతం ఉంటే మరింత ముందుకు వెళ్తామని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మత్తు మందు వైద్య నిపుణురాలు వీణ తెలిపారు. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో తల్లులు చదువుకుంటేనే పిల్లలను క్రమశిక్షణ, మంచి చెడులను చెబుతూ పెంచుతారని, తద్వారా సమాజం సైతం బాగుంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల్లో 25 ప్రసావాలు చేసిన జిల్లా ఆసుపత్రి గైనకాలజిస్ట్ శ్రావణి, సాగరిక, మత్తు వైద్య నిపుణురాలు వీణలను మున్సిపల్ పాలకవర్గం శాలువాలతో సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలోకి రాగానే 33 శాతం ఉన్న మహిళా రిజర్వేషన్లు 50శాతం పెంచారని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆయా శాఖలోని మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. అంతకుముందు వడ్డీ లేని రుణాలు సంబంధించి రూ.3.64 కోట్లు, బ్యాంకు రుణాల పంపిణీకు సంబంధించి రూ.1.30 కోట్ల విలువ గల చెక్కులను ఎస్ బి ఐ మేనేజర్ ధనలక్ష్మి అందజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా మల్కాపూర్ గ్రామం

ట్రైనీ ఐఎస్ఎస్, ఐఈఎస్ అధికారులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఇతరులకు ఆదర్శంగా ఉండడంలో గ్రామ ప్రజలు ఆదర్శానికే ఆదర్శంగా ఉన్నారని ట్రైనీ ఐఎస్ఎస్, ఐఈఎస్ అధికారులు పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా మల్కాపూర్ గ్రామంలో ఉంటూ ప్రభుత్వ పథకాల తీరు, ప్రజల జీవన స్థితి గతులను తెలుసుకున్నారు. గ్రామంలో విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి పనులలో పాల్గొని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్లను, ప్రభుత్వ పాఠశాలను, ఫార్మర్స్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ సెంటర్‌ను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో కలిసి ఆడిపాడి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఐఎస్ఎస్, ఐఈఎస్ అధికారులు ప్రియాంక, అంజాయ్, ప్రజ్ఞ, వికాస్, గుర్జార్, రాఘవేంద్ర పాండె, చమన్ సింగ్, సర్పంచ్ మహదేవి నవీన్, ఎంపీటీసి పంజాల వెంకటమ్మ ఉపసర్పంచ్ అంజనేయులుగౌడ్, కార్యదర్శి మహెందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి



నవతెలంగాణ-టేక్మాల్

విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలను అందుకోగలరని ధనురా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ ధనురా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్‌గా పి దుర్గాప్రసాద్ వ్యవహరించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విద్యార్థులు వారి అనుభవాలను తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ తమకంటూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్ , కిరణ్ లత ,ప్రభాకర్ , శ్రావణ్, నుశ్రత్ బేగం, శ్రీకాంత్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

హాజరైన ఎమ్మెల్యే , రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్‌లు



నవతెలంగాణ-కొల్చారం

ముదిరాజుల కులదైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రమైన కొల్చారంలో ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి తమ వంతు కృషి చేసామన్నారు. ముదిరాజులు కలిసికట్టుగా ఉంటూ పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం పనులు చేపట్టడం సంతోషకరమన్నారు. అదేవిధంగా పెద్దమ్మతల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, కొల్చారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆశన్న గారి అంజయ్య, స్థానిక సర్పంచ్ కె. ఉమా రాజా గౌడ్, జడ్పిటిసి మేఘమాల సంతోష్, ముదిరాజ్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జి దిగంబర్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి రమణ, ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్న గారి శేఖర్, ఎండుగుల శేఖర్, సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్, డైరెక్టర్ చింతల యాదగిరి, ఉప సర్పంచ్ చెన్నయ్య, ముదిరాజ్ నాయకులు గ్యాస్ కృష్ణ, సుదర్శన్, చంటయ్య ఎండుగుల కృష్ణ, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

భార్య పిల్లలు దూరంగా ఉన్నారని మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవ తెలంగాణ-మెదక్ టౌన్

భార్య పిల్లలు దూరంగా ఉంటున్నారని మనస్థాపం చెంది ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణంలోని పిల్లం బేస్ కాలనీకి చెందిన మోహిగారి రామకృష్ణ (40) అతని భార్య గాయత్రితో మనస్పర్ధలు కారణంగా ఇరువురు దూరంగా ఉంటున్నారు. భార్య గాయత్రి రామకృష్ణపై 498 ఏ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసు ఇంకా కోర్టులో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యా పిల్లలు దూరంగా ఉండడంతో మనస్థాపం చెంది ఇంట్లో టవల్‌తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నేటి నుంచి కూర్మ నారసింహ్మా దేవాలయ ఉత్సవాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని అత్యంత పురాతన కూర్మ నరసింహ స్వామి దేవాలయంలో ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు 40వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా అత్యంత వైభవంగా కళ్యాణోత్సవ కార్యక్రమ ఉత్సవాలను కనుల పండువగా నిర్వహించనున్నట్టు ఆలయ అర్చకులు రమణయ్య పేర్కొన్నారు. ఈ నెల 10న గణపతి పూజ, రక్షాబంధన్, అఖండ దీపారాదన, దేవతా హవనం, 11న ఆంజేయ స్వామికి పంచామృత అభిషేకం, ఆకుపూజ, చందనాలంకారం, 12 ఆదివారం రోజు 7 గంటలకు దేవాతారాధన, 9.30 గంటలకు సుదర్శణ హెూమం, పూర్ణాహుతి, 11 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అర్చకులు రమణయ్య తెలిపారు. ఈ ఉత్సవ కార్యకమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న, నల్ల పోచమ్మ దేవాలయాల్లో ప్రతిష్టించనున్న విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, గ్రామ యువకులు శేఖర్ ఉన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంపీడీవో గణేష్ రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి అన్నారు. గురువారం మెదక్- నర్సాపూర్ ప్రధాన రహదారికి ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లె ప్రగతిలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అలాగే మొక్కలకు సకాలంలో నీటిని అందించి వాటిని కాపాడుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీవో కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-నిజాంపేట

సీఎం రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సహకారంతో జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ చొరవతో మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బాధితులకు సర్పంచ్ నరసింహరెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆలకుంట రాజలింగంకు రూ.57 వేలు, ఎక్కల్దేవ్ కుంటయ్యకు రూ.30 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచి నరసింహారెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-కొల్చారం : 'కంటి వెలుగు' పథకం దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ ముత్యం గారి మేఘమాల సంతోష్ అన్నారు. గురువారం స్వగ్రామమైన వరిగుంతంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సర్పంచ్ ఉమా శ్రీకాంత్, వార్డు సభ్యులు సురేష్, ప్రేమయ్య, శేఖర్, వైద్య సిబ్బంది తోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గుండెపోటు వచ్చిన వ్యక్తిని సీపీఆర్ ద్వారా రక్షించవచ్చు



నవతెలంగాణ-మెదక్ రూరల్

ఆకస్మికంగా గుండెపోటు వచ్చిన వారిని సీపీఆర్ నిర్వహించడం ద్వారా రక్షించవచ్చని, ఆ దిశగా ప్రతి ఒక్కరు శిక్షణ పొందేలా తగు కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సీపీఆర్ శిక్షణ నిర్వహణపై వైద్యాధికారులు, ఆర్.డి.ఓ.లు, విద్యాధికారులు తదితరులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ఇటీవల చాలా మంది ఆకస్మిక గుండె పోటుతో చనిపోతున్నారన్నారు. గుండె పోటు వచ్చిన వారికి సకాలంలో సీపీఆర్ నిర్వహించడం ద్వారా మరణాలను తగ్గించవచ్చని ప్రభుత్వం భావించి ఫ్రంట్ లైనర్స్‌కు సీపీఆర్‌లో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. ముందుగా ఈ శిక్షణను వైద్య, మునిసిపల్, పంచాయత్ రాజ్, స్వయం సహాయక సంఘాలు, ఉపాధ్యాయ వర్గానికి ఇస్తే వారి ద్వారా గ్రామాలలో సీపీఆర్‌పై అవగాహన కలిగించేందుకు ఆస్కారముంటుందన్నారు. తద్వారా కొంతైనా ఆకస్మిక గుండె పోటు మరణాలను నివారించవచ్చన్నారు. ఆ దిశగా మెదక్, నర్సాపూర్ నియోజక వర్గాలలో మాస్టర్ ట్రైనర్లతో మానిక్యూర్ ద్వారా ఫ్రంట్ లైనర్స్‌కు శిక్షణ ఇచ్చేందుకు తగు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ శైలేష్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చందు నాయక్, ఆర్డీఓలు సాయి రామ్, శ్యామ్ ప్రకాష్, డీఈఓ రాధాకిషన్, డిఎల్.పిఓ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు స్వయం సమృద్ధి తో ఉజ్వల భవిష్యత్తు

కళాశాల ప్రిన్సిపల్ సంజయ్ దుబే



నవ తెలంగాణ-నర్సాపూర్

స్వయం సమృద్ధి సాధికారతతో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బీవీఆర్ఐటి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దుబె అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని తమ కళాశాలలో విద్యా ఉద్యోగ పరంగా మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీపసాద్ , కళాశాల మేనేజర్స్ బాపిరాజు, అశోక్ రెడ్డి ,విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జీఎంఆర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకట రమణ, అకౌంట్స్ మేనేజర్ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా హజరై మహిళా ఉపాద్యాయులను శాలువాలు, మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా జీఎంఆర్ పోచంపల్లి హైవేస్ ప్రాజెక్టు మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది సంధ్యారాణి, సునిత, పద్మావతి, జ్యోతి, ఫౌండేషన్ వాలెంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మైనారిటీల హక్కుల సాధనకై కృషి

రాష్ట్ర మైనారిటీ కమిటీ చైర్మన్ అన్సారి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : తెలంగాణ రాష్ట్రంలోనే మైనారిటీలకు సరైన ప్రాధాన్యత లభిస్తుందని, మైనారిటీల హక్కుల సధన కోసం కృషి చేస్తున్నట్టు రాష్ట్ర మైనారిటీ కమిటీ చైర్మన్ అన్సారి పేర్కొన్నారు. టీఎస్ ఎంసి తారిక్ అన్సారి తూప్రాన్‌కు విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ మైనారిటీ అధ్యక్షులు షేక్ బురాన్, మండల మైనారిటీ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్‌లు నాయకులతో కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మైనారిటీలు ముందున్నారని తెలిపారు. అలాంటి ముస్లీం మైనారిటీలకు బీఆర్ఎస్‌లోనే తగిన గుర్తింపునిచ్చి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలోని మైనారిటీల హక్కుల సాధన కోసం కృషి చేయనున్నట్టు అన్సారి తెలిపారు. మైనారిటీ నాయకులు ఉమర్, హజార్, సమీర్, అఫ్సర్, బీఆర్ఎస్ నాయకులు మన్నె శ్రీనివాస్‌రావ్, దామోదర్‌రెడ్డి, రమేష్, బాబి నాయుడు, నూరి ఫరూఖ్ హుస్సేన్, రిజ్వాన్, నయిం, బషీర్, మున్సిపల్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

పేదింటి వధువుల వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

ఒకే రోజు 30 మందికి పుస్తె మట్టెలు ఆదర్శంగా నిలిచిన రఘువీరారెడ్డి





నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో గురువారం జరిగిన పేదింటి వధువుల వివాహాలకు బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. ఒకే రోజు 30 మంది పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేసి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ఆదర్శంగా నిలిచారు. పుస్తె మెట్టెలు అందజేసిన రఘువీరా రెడ్డికి పేదింటి వధువుల కుటుంబ సభ్యులు బంధువులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లం తదితరులు ఉన్నారు

నాను తాండాలో...

మండల కేంద్రమైన శివంపేట గ్రామ పరిధిలోని నాను తాండాకు చెందిన దెవసూత్. హనుమంతు లక్ష్మి దంపతుల కూతురు లలిత వివాహానికి గురువారం శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, కిషన్, విజయ్, నాగేష్ ,లక్ష్మణ్ ,తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో మన్నె శ్రీనివాస్, లక్ష్మిల కుమార్తె వివాహానికి స్థానిక సర్పంచ్ దోశల బాల్ నర్స్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, వాసు, కర్ణాకర్ , కారింగుల కర్ణాకర్‌లు పాల్గొన్నారు.



కర్కపట్లలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-మర్కుక్

మసక బారిన కండ్లలో వెలుగు నింపడం జరుగుతుందని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని కర్కపట్ల గ్రామంలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గాజే నర్సింలుతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటివెలుగు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.అశాజ్యోతి, డిఈవో గణేష్, పంచాయతీ కార్యదర్శి రేఖ, అంగన్‌వాడీ టీచర్ బాగ్యలక్ష్మీ , ఎఎన్ఎమ్ చంద్రకళ, ఆశావర్కర్‌లు కవిత, వార్డు సభ్యులు బాలకృష్ణ, మధు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గ్రామ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నవీన్, గ్రామస్థులు నాగులు , నర్సింలు తదితరులున్నారు.



నవతెలంగాణ

4



సిద్దిపేట

శుక్రవారం 10 మార్చి 2023

కంటి లోపాలను పరిష్కరించేందుకే కంటి వెలుగు

నవతెలంగాణ-తొగుట

కంటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కంటి వెలుగు 2 కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ఎంపీటీసీ కొమ్ము శరత్, రైతు బంధు మండల అధ్య క్షుడు బోధనం కనకయ్యలు అన్నారు. గురువారం మండలంలోని గణపూర్ గ్రామంలో కంటి వెలుగు 2.శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం గొప్ప విష యమన్నారు. ధనికులు,పేదలు అని తేడాలేకుం డా అన్ని వర్గాల ప్రజలకు కంటి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ ప్రతి గ్రామంలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, వైద్య అధికారి డాక్టర్ రాధకిషన్, హెల్త్ సూపర్‌వైజర్ శ్యామల, స్వామి, పంచాయతీ కార్యదర్శి గణేష్, ఏఎన్ఎంలు, అంగ న్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

- గజ్వేల్ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-జగదేవపూర్

మండల పరిధిలోని దౌలపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్సలు పొందుతుండగా వారికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు రాగుల అంజయ్యకు రూ.49 వేలు, జూపల్లి లలితకు రూ.15 వేలు, జిల్లెల సుమంజలి రూ.13 వేలు అందించారు. అందుకు సహకారాన్ని అందించిన ప్రతాప్ రెడ్డి, హరీశ్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాస్కర్, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు నారాయణ, నాయకులు నర్సింలు, అశోక్, కనకయ్య, జె.రాములు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-దౌల్తాబాద్





మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తాటి రాజు(28) బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి సుగుణ ప్రతిరోజు మాదిరిగానే వ్యవసాయ కూలికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి ఇంటి తలుపులు చూడగా లోపలి నుంచి దర్వాజాకు గడియ పెట్టి ఉంది. కొద్దిసేపు ప్రయత్నం చేయగా రాకపోవడంతో ఇరుగుపొరుగు వారి సహాయంతో తలుపు గడియ తీయగా రాజు దూలానికి వేలాడుతూ కనిపించాడు. రాజు రాయపోల్ మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి దాబాలో పనిచేస్తాడని మృతుడి తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని మర్పడగ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. పది లక్షల విలువ చేసే సీసీ రోడ్డు పనులను వైస్ ఎంపీపీ దేవి రవీందర్ ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ ఏ మల్ల రజిత రాజిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబాగౌడ్. ఎంపీటీసీ పత్తి ఆంజనేయులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్లతో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి తన్నీరు హరీష్ రావుల సహకారంతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్పంచును సన్మానించిన కురుమ కులస్తులు



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న బీరప్ప కామరాతి మహంకాళి పెద్ద పండుగ జరిగేందుకు సహకరించిన సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ లను కురుమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి బీరప్ప దేవాలయాన్ని సందర్శించి మొక్కులు చెల్లించుకున్నారు

వేణు కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేణుగోపాల్ గౌడ్ కుటుంబాన్ని బాల్య మిత్రులు పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. గురువారం మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంగ వేణుగోపాల్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వేణు చిన్ననాటి (బాల్య) స్నేహితులు గురువారం మృతుని కుటుంబాన్ని కలిసి పరామర్శించి, పదివేల రూపాయల నగదుతో పాటు ఒక క్వింటాల్ బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితుడు వేణు మరణ వార్త తమను తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. స్నేహితుడి ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలన్నారు. గౌడ వృత్తి నమ్ముకుని పని చేస్తున్న వేణు అనారోగ్య భారిన పడి మృతి చెందడం బాధకారమన్నారు. వెంటనే ప్రభుత్వం వేణు కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కండ్ల కొయ్య యాదగిరి, నారోజు రమేష్ చారి, వేముల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, తీపిరెడ్డి రాజు , ఎండి శుకూర్ ,వెంకటాపూర్ బాలరాజు, ఆర్ నరసింహ చారి, రామకృష్ణ, ప్రవీణ్ కుమార్, గౌస్ పాష, యూసుఫ్ పాష, టీ శేఖర్ రెడ్డి, ఆర్ స్వామి, ఏలిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-దౌల్తాబాద్



మృతులు, బాధిత కుటుంబాలకు ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇంటిని పోషించే పెద్దదిక్కు కోల్పోవడం మూలంగా ఆ కుటుంబం ఆర్థికంగా, మానసికంగా ఎంతో నష్టానికి గురవుతుందన్నారు. బాధితులు వారి పిల్లలను ఉన్నత విద్యను చదివించినప్పుడే పేదరికం పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంచమి స్వామి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, చింటూ పాల్గొన్నారు.

భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

భరోసా సెంటర్ ద్వారా బాధితులకు సత్వర సేవలు అందించడం జరుగుతుందని సీపీ. ఎన్. శ్వేత అన్నారు. గురువారం పోలీస్ కమిషనరేట్ భరోసా సెంటర్ స్థాపించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సెంటర్‌లో కేక్ కట్ చేసి భరోసా సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం భరోసా సెంటర్ సిబ్బందితో మహిళల, బాలల రక్షణ కోసం సత్వర సేవలు అందించడానికి తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సేవల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థాపించిన నాటి నుంచి బాధితుల్లో భరోసాను కలిగిస్తూ, లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పించడంతో పాటు వారికి పూర్తి సహయ సహకారాలను అందిస్తుందని తెలిపారు. పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. కాంపెన్సేషన్ రాని కేసులను





లిస్ట్ ఔట్ చేయాలని మహిళా ఇన్స్‌పెక్టర్ ఏబి దుర్గకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) మహేందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఏబీ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది కే వినోద, కే సౌమ్య, ఎం భవాని, రేణుక, హరిత, నవనీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

బస్తి దవాఖాన సందర్శన

సిద్దిపేటలోని భరోసా సెంటర్ వద్ద ఉన్న బస్తి దవాఖానని సీపీ. శ్వేత సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏ రకమైన వైద్యం అందిస్తున్నారు, ఎటువంటి చికిత్సలు చేస్తు న్నారో తెలుసుకొని దవఖాన పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ మహేందర్, మహిళా ఇన్స్‌పెక్టర్ బి దుర్గ, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కంటి వైద్య శిబిరాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని మాలపల్లి గ్రామంలో కంటి వైద్య శిబిరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒకరికి కంటి చూపు ప్రధానమైందని వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల మల్లయ్య, డీఎం అండ్ హెచ్ఓ డా.కె.సౌమ్య , కార్యదర్శి కల్పన , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపరాణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డులో గురువారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆ వార్డు కౌన్సిలర్ ఉడుముల ఇన్నమ్మతో కలిసి స్వరూప రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చూపు ఉండాలని, చూపు లేనివారికి ఎంత ఇబ్బంది ఉంటుందో ఊహించజాలమని అందుకోసమే సీఎం కేసీఆర్ కటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, మెడికల్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేబర్తి సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరు కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డాకూరి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్









తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని గంభీర్‌పూర్ గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పుష్పలత, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి అన్నారు. దుబ్బాక మండల పరిధిలోని గంభీర్‌పూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ కరికే భాస్కర్, ఉప సర్పంచ్ మాచమైన బాలయ్య, వార్డు సభ్యులతో కలిసి ఎంపీపీ పుష్పలత కిషన్, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డిలతో కలిసి కంటివెలుగు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కంటి చూపు బాగుండాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జయంతి, పంచాయతీ సెక్రెటరీ చంద్రం, మైపాల్ రెడ్డి, నీరటి నరసింహులు, చింతు లింగం, టీఆర్ఎస్ దుబ్బాక మండల ప్రెసిడెంట్ బాణాల శ్రీనివాస్, కృష్ణంరాజు, రామక్కపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.హిమబిందు, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన అధికారులు





నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో నూతనంగా సాగు చేసిన రైతు వెంకట్ రెడ్డి ఆయిల్ ఫామ్ తోటను మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటలు లాభదాయకమన్నారు. రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను నేరుగా ప్రభుత్వ రంగ సంస్థ కొనుగోలు చేస్తుందన్నారు. ఖచ్చితమైన మార్కెట్ వ్యవస్థ ద్వారా ఆయిల్ ఫామ్ రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో నగదు చెల్లింపులు జరుగుతాయన్నారు. మన రాష్ట్రానికి సుమారు 3.66 లక్షల టన్నుల పామ్ ఆయిల్ అవసరం కాగా ప్రస్తుతం 39,346 టన్నులు మాత్రమే ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఈ కొరతను అధిగమించడానికి 2.5 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం మండలంలో 76 మంది రైతులు 480 ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్ , విష్ణు వర్ధన్, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

కుకునూరు పల్లిలోని రైతు కాచం నవీన్ సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ తోటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఆడ మగ పువ్వులను గుర్తించి వాటి నివారణతో మొక్క ఎదుగుదల జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్, ఏవో ప్రియదర్శిని, ఏఈఓ రజిత పలువురు రైతులు ఉన్నారు.

యువత క్రీడా రంగంలో రాణించాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్

నవతెలంగాణ-వర్గల్

సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిష్ణ కబడ్డీ క్లబ్ నెంటూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డీ వాలీబాల్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు జిల్లా అధికార ప్రతినిధి పుదారి నందన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని వారు అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి పుట్టిన నేలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలన్నారు. క్రీడాకారులకు యువలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. తన వంతు సాయంగా క్రీడాకారులకు క్రీడా దుస్తువులు, క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో బేగం పేట్ ఎస్ఐ అరుణ్, నెంటూర్ సర్పంచ్ నిమ్మ రంగారెడ్డి, ఎంపీటీసీ శ్యామల షాదుల్ల గౌడ్, విశ్వశాంతి విద్యానికతన్ ప్రిన్సిపల్ దయాకర్, గ్రామ యువత, వివిధ గ్రామల నుంచి వచ్చిన క్రీడా కారులు పాల్గొన్నారు.



గుగ్గీల్లలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని మండల పరిధిలోని గుగ్గీల్ల గ్రామంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, సర్పంచ్ సీత లక్ష్మి కలిసి గురువారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీడీఓ రాము గ్రామస్తులకు సూచించారు. ఏఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ కొమిరె మల్లేశం, ఉప సర్పంచ్ తిరుపతి, పీఏసీఎస్ డైరెక్టర్ సీత భూమయ్య, వార్డ్ సభ్యులు, వైద్య బృందం, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు హాజరయ్యారు.



లారీ, ఆటో ఎదురెదురుగా ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-చేర్యాల



లారీ, ఆటో ఎదురెదురుగా ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ భాస్కర్ రెడ్డి, మృతుని కుమారుడు చిలువేరు నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామపంచాయతీ కార్మికుడు (ఎం పీ డబ్ల్యూ) చిలువేరు ఐలయ్య(58) కుటుంబ సభ్యులతో బుధవారం అయినవోలు జాతరకు వెళ్లాడు. దైవ దర్శనం చేసుకుని అదే రాత్రి టీఎస్ 26 టీ 3069 నెంబర్ గల ఆటోలో సిద్దిపేట జిల్లా కొమురవెళ్లి మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి దర్శనం కోసం వస్తుండగా గురువారం తెల్లవారుజామున దాదాపు మూడు గంటల సమయంలో చేర్యాల మండల కేంద్రం కొత్త బస్టాండ్ సమీపంలోని పెట్రోల్ పంపు వరకు చేరుకోగా సిద్దిపేట వైపు నుంచి టీఎస్ 05 యు ఏ 6552 నెంబర్ గల లారీ అతి వేగంగా, అజాగ్రత్తగా ఆటోను ఢీకొట్టాడు. దీంతో ఆటోలో ఉన్న ఐలయ్య తల, కాలుకు తీవ్ర గాయాలు కావడంతో 100కు డయల్ చేయడంతో వెంటనే పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఐలయ్యను పరీక్షించగా అప్పటికే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ భాస్కర్ రెడ్డి తెలిపారు.

సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ- గజ్వేల్



సీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమ ఆహ్వాన పత్రికను సీఎం కేసీఆర్‌కు అందజేయడం జరిగింది. గురువారం ప్రగతి భవనంలో మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో గజ్వేల్ ఉమామహేశ్వర ఆలయ నిర్వాహకులు సీఎంను కలిసి పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు, ఆలయ నిర్వాహకులకు సూచించారు. తప్పకుండా హాజరవుతానని నిర్వాహకులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈ శశిధర్ ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు, మఠం శివకుమార్, మఠం నవీన్ కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు, మున్సిపల్ చైర్మన్ నేతి రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కళ్యాణ్కర్ నర్సింగరావు గోలి సంతోష్, జంగం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలి

నవతెలంగాణ-తొగుట



విద్యార్థినిలు బాగా చదివి భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల స్వీపర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు పి.గౌరీ శంకర్ రెడ్డి రూ.2000 విలువ చేసే నిత్యావసర సరుకులు అందించి, శాలువతో సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు బాగా చదివి రేపటి తరం మహిళలుగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పి.జనార్థన్ రెడ్డి, రవికిరణ్, భూమయ్య, విజయ భాస్క ర్,సుధాకర్,కిష్టయ్య,ప్రియాంక,వినోద పాల్గొన్నారు.

ఎర్రవల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని సాధించవచ్చన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో భాగంగా డీఈవోగా సిహెచ్.గౌతమ్, ఎంఈఓగా శ్రీకరన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలుగా సిహెచ్ మౌనిక, ఎస్ఎంసి చైర్మన్‌గా నాగారం భాస్కర్, సిఆర్పిగా రాఘవ, ఉపాధ్యాయులుగా శ్రీజ, శివాని దివ్య , వరుణ్, వైష్ణవి, దీక్షిత తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తుమ్మ.కుమార్ శ్రీశైలం, బిక్షపతి అన్నపూర్ణ, స్వాతి, ప్రవళిక, మనిషా శ్రీలత, నవనీత, తదితరులున్నారు.

పంటల సాగుపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-జగదేవపూర్



మండల పరిదిలోని అలిరాజ్ పేట గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రమ్యరవి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ శాఖ సహకారంతో శ్రీమతి నీలారాణి, కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, సహాయసస్య రక్షణ అధికారిచే రైతులకు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు మొక్క జొన్న , ఇతర రబీ పంటలపై రైతులకు సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆఫీల్డ్ డే ప్రోగామ్‌ను నిర్వహించారు. శేషారెడ్డి ,డిప్యూటీ డైరెక్టర్ లు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నగర్ సర్పంచ్ శ్యామల రాజు, మండల వ్యవసాయ అధికారి వసంత్ రావు, ఎయిఓ, శరణ్య, ఉపసర్పంచ్ రమేష్, రైతు సత్తిరెడ్డి, రామబాద్రారెడ్డి, బాపురెడ్డి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీరప్పకు నాగవెల్లి బోనాలు

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న బీరప్ప పెద్ద పండుగ సందర్భంగా బుధవారం రాత్రి కురుమ కులస్తుల ఆధ్వర్యంలో నాగవల్లి బోనాలను చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల విన్యాసాలు డోలు చప్పుళ్లతో బోనాలను బీరప్ప దేవాలయానికి తీసుకువెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్



పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం రిమ్మనగూడ గ్రామానికి చెందిన శివనగారి విజయకు మంత్రి హరీష్ సహకారంతో మంజూరైన రూ.83,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కును చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, నాచారం దేవాలయం డైరెక్టర్ భీమప్ప, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, ఉమర్ ,వెంగల స్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి







నవతెలంగాణ-చేగుంట : ప్రతి ఒక్కరి కంటి చూపు బాగుండాలనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారని జెడ్పీటీసీ శ్రీనివాస్ పేర్కొన్నా రు. చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల కంటి చూపు బాగుండాలనే ఆలోచన తో రాష్ట్రంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారన్నారు. సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట పట్టణ ప్రజలు కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ లక్ష్మణ్ బాబు ఎస్సై ప్రకాష్ గౌడ్, డాక్టర్లు అనిల్ కుమార్, వెంకటేష్, ఈవో రాణి , ఎంపీటీసీ వెంకటలక్ష్మి , ఉప సర్పంచ్ సురేఖ ఎల్లేష్, వార్డు సభ్యులు, భూపాల్ సురేందర్ ఎర్ర యాదగిరి, షబ్బీర్ బేగం, రైస్ ఉన్నిసా బేగం , డైరెక్టర్ సిద్ధ రాములు , కో ఆప్షన్ సభ్యులు జయరాములు , వైద్య సిబ్బంది పగడయ్య, జ్యోతి, నర్సింలు. రాజిరెడ్డి, ఆశా వర్కర్లు నాగమణి, కేతమ్మ, విజయ, గ్రామ పంచాయతీ సిబ్బంది లింగం పాల్గొన్నారు.

అంధత్వాన్ని పారద్రోలడానికే కంటివెలుగు

అంధత్వాన్ని పారదోలడానికి రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా వృద్ధులను, ప్రజలను సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నాడని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ నిర్మల సత్యనారాయణలతో కలిసి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు రావడానికి చిన్నతనంలో పోషకాహార లోపం, గాయం వల్ల కళ్ళు దెబ్బతిని అంధత్వానికి దారి తీస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్ కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఉప సర్పంచ్, ఫార్మసిస్ట్ పగడయ్య, నర్సింలు, మనోహర్, మాజీ సర్పంచ్ కొండి మల్లేశం, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు : దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ ముక్క కనకయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల స్వరూప , పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని వాసవీ కల్యాణమండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రికగనైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జహీరాబాద్ ట్రస్మా ఆధ్వర్యంలో నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ప్రశ్న అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు నామ రవి కిరణ్ జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. న్యూ ఏజ్ ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు ప్రేరణ కలిగిస్తూ ఉపన్యసించారు. నియోజకవర్గంలోని సుమారు 40 ప్రవేట్ పాఠశాలలోని ఉన్నత తరగతి విద్యార్థినిలకు నేటి సమాజంలో స్త్రీ పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల పాఠశాలల వారిగా విజేతలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అతిథులుగా మహిళ ప్రతినిధులు మొగుడంపల్లి మండల జడ్పిటిసి అరుణ విజయమోహన్ రెడ్డి, న్యాలల్ మండల జడ్పిటిసి స్వప్న భాస్కర, స్రవంతి అరవింద్ రెడ్డి, మున్సిపల్ సానిట ఇన్స్పెక్టర్ సంధ్య, నామ స్రవంతి, మేడం సుధా తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల అందజేత

జహీరాబాద్ మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న పలువురు మహిళ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. నూతన వస్త్రాలు అందజేవారు. కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ,జనార్ధన్ రెడ్డి కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్, సభ్యులు మోహన్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,చంద్రశేఖర్, గౌతమ్ సునీల్, సంతోష్ , మాజీ పి ఆర్ టి యునాయకులు సుభాష్ రెడ్డి, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



నవతెలంగాణ-చేర్యాల : ఉత్పత్తిలో సగభాగంగా ఉన్న మహిళలకు అవకాశంలో సగం వాటా ఇవ్వాలని శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఐద్వా ఆధ్వర్యంలో దాసరి పద్మ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళావతి మాట్లాడుతూ సమాజంలో మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని, అనేక చోట్ల అత్యాచారాలు జరుగుతుంటే వాటిని అరికట్టకుండా మరో వైపు కేంద్ర మంత్రులు సైతం నీచపు మాటలు మాట్లాడుతూ మహిళలను కించపరిచే విదంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. భారత మాత ముద్దు బిడ్డలం అని చెప్పుకునే వారు మాతృమూర్తులను అగౌరవ పరచడం సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఇప్పటికయినా పటిష్టమైన చట్టాలు తెచ్చి కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి పనిలో మహిళలు ఉన్నారని అలాంటి మహిళలను పని ప్రదేశాలలో లైంగికంగా వేదిస్తూన్నారని అలాంటివారికి రక్షణ కరువయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలకు ఉందని,రక్షణ కల్పించినప్పుడు మాత్రమే స్త్రీలకు మనం ఇచ్చే గౌరవమని అన్నారు. సదస్సులో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తిని శారద, రమ, రాధ, లావణ్య సులోచన, నర్సవ్వ, భాగ్యలక్ష్మి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం కాంగ్రెస్‌లో జోష్

నవతెలంగాణ జిన్నారం : జిన్నారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఉత్తేజంతో గ్రామ గ్రామాన నూతన కమిటీల ప్రక్రియలో భాగంగా నయా జోష్ సంతరించుకుంటుందని జిన్నారం మండలం మండల ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ పేర్కొన్నారు. గురువారం సోలక్ పల్లి,మంగంపేట్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోలక్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా పట్లోళ్ల భాస్కర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కుమ్మరి వెంకటేష్, మంగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఎండి ఖలీమ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఊట్ల రాజులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, జయప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన కర్ణాటక ఎంపీ

ముగిసిన వందరోజుల యజ్ఞం





నవతెలంగాణ - ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గత 99 రోజులుగా గిరి మహారాజ్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా కర్ణాటక ఎంపీ, కేంద్ర రసాయన, ఎరువుల, ఇంధన సహాయ శాఖ మంత్రి భగవత్ కుబ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా వైదిక పాఠశాల విద్యార్థులు, ఆశ్రమ పిఠాధిపతి 108 అవధూత గిరి మహారాజ్ లు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో గల పంచవృక్షాలకు, జ్యోతిర్లింగాలకు, గత కొంతకాలంగా కొనసాగుతున్న రుద్ర సహిత దత్త యజ్ఞం లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆశ్రమం తరఫున ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, శ్రీశ్రీ 1008 మహంత్ సిద్దేశ్వర స్వామి పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైదిక పాఠశాల విద్యార్థులు, నాయకులు రామ్ చందర్ రాజనర్సింహ రెడ్డి, మాధవ రెడ్డి, విజయేందర్ రెడ్డి, క్రిష్ణ, బత్తినీ పాండు తదితరుహాజరయ్యారు.

పెద్దమ్మ తల్లి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన పెద్దమ్మతల్లి కల్యాణ మహోత్సవ నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు హాజరు కావాలని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిని ముదిరాజ్ సంఘం నాయకులు పుట్ట అంజనేయులు, బీఆర్ఎస్ మర్కుక్ మండల సీనియర్ నాయకులు సాయిరెడ్డి రాంరెడ్డిలు ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బావానందపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, లక్ష్మారెడ్డి, క్రాంతి కుమార్, కిషోర్, కొండల్ ఆశోక్ తదితరులున్నారు.

ప్రచార రథాన్ని ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రచార రథాన్ని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. గురువారం హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రచార రథానికి రాంపూర్ కోటి లింగాల దేవాలయంలో వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ప్రారంభించారు. అనంతరం తోగుట మండల కేంద్రంలో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, కిసాన్ సెల్ అధ్యక్షులు సిద్ధి శ్రీనకర్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జీడిపల్లి స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల కృష్ణ, స్వామి, విష్ణు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

మండల పరిధిలోని అక్కెనపల్లి మాడల్ స్కూల్లో గురువారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్ తెలిపారు. పాఠశాలలో పై తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. స్వపరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

పేదింటి యువతి పెళ్లికి పుస్తె మట్టెలు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన భూక్య గోపాల్ మన్నెమ్మ కూతురు వివాహానికి మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి పుస్తె మట్టెలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, బెక్కల్ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, ఎంపీటీసీ నముకు, యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్, రాజేష్, వెంకటేష్, సత్తయ్య రవి, శ్రీనివాస్, సంపత్, పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ప్రభుత్వం

నవతెలంగాణ జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. గురువారం జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లీ గ్రామానికి చెందిన ఫకీర్ ఎండీ జైనుద్దిన్ షా చికిస్త నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అప్లయ్ చేసుకున్న లబ్ధిదారుకు మంజూరు అయిన. రూపాయలు 2 లక్షలు విలువ గల ఎల్ ఓ సి చెక్కును గ్రామ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయేల్ బాబీ తదితరులు ఉన్నారు.

పంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే ఇప్పించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం టీఆర్ఎస్ కేవి జిల్లా అధ్యక్షుడు రాగల లక్ష్మణ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బందికి వేతనాలు సైతం సరిగా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు భూపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ జిల్లాలోని పలు మండలాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి పెళ్లికి ప్రతాపరెడ్డి సాయం

నవతెలంగాణ జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారం గ్రామానికి చెందిన ఈదిగాని యాదయ్య కుమారుడు రాజు పెళ్లికి సంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి గురువారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్నాటి శ్రీనివాస్, పూడూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హెూం మంత్రికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ సభ్యునిగా నియమించినందుకు రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ మహమూద్ అలీని కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు మహమ్మద్ తనివిర్ తెలిపారు. గురువారం హైదరాబాద్లోని హెూం మంత్రి కార్యాలయానికి వెళ్లి శాలువా పూలమాల లతో కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు హనుమాన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మహిళా అధికారులకు సన్మానం



నవతెలంగాణ జోగిపేట

అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకుని గురువారం రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో అందోల్ డివిజన్ వ్యవసాయ కార్యాలయంలో మహిళ అధికారులు ఏడిఏ అరుణ, ఏవో విజయరత్న, ఏఈవోలు సౌజన్యలను రైతు సహాయ వేదిక బోర్డు డైరెక్టర్ డాకూరి వెంకటేశం, సంగారెడ్డి జిల్లా రైతు సహాయ వేదిక కార్యనిర్వాహకులు రవిరాజు, వెంకట్ రెడ్డి, రవీంద్రనాథ్, రాములు, రైతులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

నేటితో ముగియనున్న గురు చరిత్ర సప్తాహం

- శనివారం అవతరణిక, ప్రసాద వితరణ
- లోక కళ్యాణార్థమేనన్న దత్తక్షేత్రం వ్యవస్థాపకులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం క్షేత్ర రాంపూర్‌లోని "కల్పవృక్ష ఛ్చాయా" శ్రీపాద శ్రీ వల్లభ దత్తక్షేత్రంలో కొనసాగుతున్న గురు చరిత్ర పారాయణం శుక్రవారంతో ముగియనుంది. గత శనివారం ఉదయం దత్తక్షేత్రంలో ప్రారంభమైన గురు చరిత్ర పారాయణం, ప్రవచన కార్యక్రమాలు శుక్రవారంతో ముగియనున్నాయి. శనివారం రోజు ఉదయం అవతరణిక, ప్రసాద వితరణ కార్యక్రమాలతో సప్తాహ కార్యక్రమం పూర్తికానుందని దత్తక్షేత్రం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కుప్పా శ్రీపాద శర్మ తెలిపారు. లోక కళ్యాణార్థం వారం రోజులుగా గురు చరిత్ర పారాయణం నిర్వహించామని పేర్కొంటూ శనివారం ఉదయం అవతరణిక (ఫల శృతి) నిర్వహించి తీర్థ , ప్రసాద వితరణ చేయనున్నట్టు ఆయన తెలిపారు.

పూర్తికానున్న దత్త దీక్షలు

దత్తక్షేత్రంలో నిర్వహించిన గురు చరిత్ర పారాయణం, ప్రవచనం సందర్భంగా భక్తులు చేపట్టిన దత్త దీక్షలు శనివారం ముగియనున్నాయి. దత్త క్షేత్రానికి సంబంధించిన పలువురు భక్తులు దత్త దీక్షలు చేపట్టారు. గురుచరిత్ర పారాయణ నేపథ్యంలో భక్తులకు కావలసిన వసతి సదుపాయాల ఏర్పాటులో సేవలందించారు. అదేవిధంగా పారాయణం, ప్రవచనం కార్యక్రమాలలో ఏకాగ్రతతో పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మతల్లి, పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ తన వంతు సహాయంగా రూ.లక్ష, పెద్దమ్మ దేవాలయానికి రూ.30 వేల విరాళం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ముత్యాలు, జగదీష్,దేవాలయ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్, నక్క వెంకటేష్ గౌడ్, విశాల్ గౌడ్, సుధాకర్ గౌడ్, రాములు గౌడ్, రాములు, కుమ్మరి వెంకటేశ్, మహేష్, నాగులు,నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మద్‌పూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

5 తులాల బంగారం, 20 తులాల వెండి, 50 వేల నగదు అపహరణ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఇంటి యజమాని అయిలెని రాంరెడ్డి ఈ నెల 3వ తేదీన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లాడు. హైదరాబాదు నుంచి గురువారం ఇంటికి వచ్చిన యజమాని ఇంటి తాళం పగుల గొట్టి ఉండటం చూసి కంగుతిన్నాడు. ఇంట్లో బీరువా పగలగొట్టి వస్తువులు చిందరవంతంగా పడవేసి ఉన్నాయి. బీరువాలోని 5 తులాల బంగారం, 20 తులాల వెండి, 50 వేల నగదు కనబడకపోవడంతో లబోదిబోమన్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును పోలీసులు అడిగి తెలుసుకున్నారు.

సీతారామ ఉత్సవాలకు ఆలయం ముస్తాబు

నవతెలంగాణ-గజ్వేల్



సీతారామ ఉమామహేశ్వర నిర్మాణం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 11, 12, 13వ తేదీల్లో నిర్వహించేందుకు నిర్వాహకులు ఆలయాన్ని ముస్తాబ్ చేస్తున్నారు. 500 సంవత్సరాలు చరిత్ర గల సీతారామ ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం కోసం నిర్వాహకులు గత నెల రోజులు రాత్రింబవలు అక్కడే ఉండి ఏర్పాట్లు చేస్తున్నారు. గజ్వేల్ పట్టణంలో నాలుగు దిక్కులు సీతారామ ఉమామహేశ్వర విగ్ర ప్రతిష్ట కమాన్లను ఏర్పాటు చేయడంతో సుందరీకరణగా గజ్వేల్ పట్టణం కనిపిస్తుంది. దేవాలయం నుండి వెళ్లే నాలుగు వైపులా ముఖద్వారాలు భారీగా కటౌట్లతో ఏర్పాటు చేశారు. ఆ కమాన్లపై చరిత్రను కొంత లిఖించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టితో ఉమామహేశ్వర దేవాలయంకి ఎండోమెంట్లు కింద రూ 500 కోట్ల రూపాయలు కేటాయించి పనులు పూర్తిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మంచి రోజులు ఉన్నందున విగ్ర ప్రతిష్ట ముందుగా జరుపుకోవాలని నిర్ణయించారు. గజ్వేల్ పాత తాలూకు నుండి కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా నుండి నలువైపులా ప్రతిఏటా ఉత్సవాలకు భక్తులు బాగా తరలి వస్తారు. భక్తులు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజా ప్రతినిధులకు ఆహ్వానం అందించారు. గజ్వేల్ పట్టణంలో సీతారామ ఉమామహేశ్వర దేవత విగ్రహాలను సిద్ధంగా చేయగా దేవాలయ పరిసరాల ప్రాంతాల్లో పరిశుభ్రత చర్యలు మున్సిపల్ శాఖ అధికారులు దగ్గరుండి చేస్తున్నారు. ఒకే దేవాలయంలో రామాలయం శివాలయం ఉండడంతో ప్రత్యేకత చాటుకుంటుంది. గజ్వేల్ పట్టణంలో పాత బస్తీలో 500 సంవత్సరాల క్రితం ఈ రెండు విగ్రహాలు వెలిసినట్టు పూర్వీకులు చెప్పుకుంటారు. నాటి నుండి భద్రాచలంలో రాములు కళ్యాణం తర్వాత పక్షం రోజులకు గజ్వేల్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ఈసారి విగ్రహ ప్రతిష్ట పుణ నిర్మాణంలో భాగంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆలయాల నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, ఆలయాల కమిటీ సభ్యులు కాల్వ శ్రీధర్ రావు, మిగతా సభ్యులు దేవాలయం వద్ద నుండి ఏర్పాటు చూస్తున్నారు. గజ్వేల్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారు.



సహిదా దర్గా ఉరుసు ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

గురువారం నుండి గజ్వేల్ పట్టణంలో గ్యార షహీదా దర్గా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు ముత్త వలీల్ లు మతిన్, జఖీయోద్దీన్, గఫర్, ఫర్వేజ్ నేతృతంలో నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఆ చర్చిగా చికెన్ వేశారు. గురువారం ముత్తావలి ఇంటి నుంచి గంధం ఊరేగింపు కార్యక్రమం, కవాలి నిర్వహిస్తారు. శుక్రవారం దీపాలను వెలిగించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. మతసామరస్య లకు ప్రత్యేకగా ఉత్సవాలు నిర్వహిస్తామని నిర్వాకుడు మతిని తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-ఝరాసంగం



ఝరాసంగం మండలంలో ఓ వ్యక్తి అదృశ్యం కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... రాయికోడ్ మండలంలోని కుసునూర్ గ్రామానికి చెందిన బేగరి సురేష్(40) కుటుంబంతో కలసి సికింద్రాబాద్‌లో నివాసముంటున్నాడు. గత నెల 18న తన అత్తగారి గ్రామం బర్దీపూర్ వెళ్లి అక్కడి నుంచి సికింద్రాబాద్‌కు వెల్లుతున్నాని చెప్పి బయలుదేరాడు. ఇప్పటివరకు తిరిగి ఇంటికి రాలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ తెలియలేదు. భార్య బేగరి పార్వతి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ కే.రాజేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.